News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :38 | ఖమ్మం | ఆదివారం,మార్చి 24, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మార్చి 24 జాతీయ సంతాప దినం: పుతిన్



సీకే న్యూస్ హైదరాబాద్ :రష్యాలోని మాస్కో నగరంలో సిటీ హాల్ లో ఉగ్రవాదులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. అయితే ఈ దాడిపై రష్యా అధ్యక్షుడు వ్లామిదిర్ పుతిన్ స్పందించా రు. ఉగ్రవాదుల కాల్పుల్లో 143 మంది చనిపోయారు. ఇంకా వందమందికి పైగా గాయాలపాలైయ్యారు. ఈనేపథ్యంలో రేపు (మార్చి 24)న జాతీయ సంతాప దినంగా ప్రకటించాడు. మాస్కో సమీపంలోని

వివరాలు 2లో..



# ఉగాది తర్వాత కేసీఆర్ రోడ్‌షో

## బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్‌లు కూడా

- మరో మూడు స్థానాలకు అభ్యర్థులను
- ఖరారు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్
- నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి,
- భువనగిరి బరిలో క్యామ మల్లేశ్
- 16 స్థానాలకు పూర్తయిన ఎంపిక
- హైదరాబాద్‌కు ఖరారుకాని అభ్యర్థి

వివరాలు 2లో..

సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారం చేజారడంతో క్యాడర్‌లో స్థైర్యం దెబ్బతిన్న వేళ.. నేతలంతా ఒక్కొక్కరుగా కారు దిగుతుండడంతో పార్టీ బలహీనపడిన వేళ.. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మూడో స్థానమేనని సర్వేలన్నీ స్పష్టం చేస్తున్న వేళ.. అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతున్నారు. శ్రేణుల్లో ధైర్యం నింపి.. కనీస సంఖ్యలోనైనా ఎంపీ సీట్లను దక్కించుకోవడం ద్వారా పార్టీ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తయిన నేపథ్యంలో ఉగాది పండుగ (ఏప్రిల్ 9వ తేదీ) తరువాత ప్రచారం మొదలుపెట్టనున్నారు. గతంలో భారీ బహిరంగ సమావేశాలకే ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్.. ఈసారి వాటితోపాటు రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లలో ఎక్కువగా పాల్గొనాలని నిర్ణయించారు. తద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని భావిస్తున్నారు. మొత్తం 17 నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం ఉండేలా పార్టీ శ్రేణులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కాగా, రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ స్థానాలకుగాను 13 స్థానాలకు ఇంతకుముందే అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. మరో మూడు స్థానాలకు అభ్యర్థులను శనివారం ప్రకటించారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ నుంచి మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్‌ను బరిలోకి దింపాలని నిర్ణయించారు. నల్లగొండ నుంచి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డిని, భువనగిరి నుంచి క్యామ మల్లేశ్‌ను అభ్యర్థులుగా ఖరారు చేశారు. తాజాగా ప్రకటించిన 3 స్థానాలు కలిపి మొత్తం 16 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది. దీంతో హైదరాబాద్ స్థానానికి మాత్రమే అభ్యర్థి ఎంపిక మిగిలి ఉంది. బీసీ సామాజికవర్గానికి చెందిన నూతి శ్రీకాంత్‌ను హైదరాబాద్ అభ్యర్థిగా పార్టీ పెద్దలు దాదాపుగా ఖరారు చేసినప్పటికీ అధికారికంగా

### కేజ్రీవాల్ అరెస్ట్‌ను కేసీఆర్ ఖండించడం

# గురిగింజ నీతే



- కూతురును అరెస్ట్ చేసినప్పుడు మాట్లాడని కేసీఆర్... కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండిస్తున్నారు.. మర్మమేమిటో?: కిషన్ రెడ్డి ప్రశ్న
- కవిత అరెస్ట్‌కు... తెలంగాణకు, తెలంగాణ సెంటిమెంట్‌కు, తెలంగాణ ప్రజలకు, బీజేపీకి సంబంధం లేదన్న కిషన్ రెడ్డి
- కవితను దృష్టిలో పెట్టుకొని మద్యం కేసు దర్యాప్తు జరగలేదని వెల్లడి
- మద్యం కేసులో తాను ఆధారాలతో సహా నిరూపిస్తానని కేసీఆర్‌కు సవాల్
- కేజ్రీవాల్ అరెస్ట్‌ను అందరూ సమర్థిస్తున్నారని వ్యాఖ్య
- కేసీఆర్ ఆచరిస్తే... కేజ్రీవాల్ అనుసరించారని ఎద్దేవా

వివరాలు 2లో..

### ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు షాక్..

## ఈడీ కస్టడీ 3 రోజులు పొడిగింపు



- కవిత విచారణకు సహకరించడం లేదంటూ ఈడీ ఆరోపణ
- సమీర్ మహేంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలన్న ఈడీ
- సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయన్న ఈడీ తరపు లాయర్
- కవిత కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- సోదాల్లో కవిత మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి

వివరాలు 2లో..

### నేను చేరలేనంత దూరం కాదు...

## దొరకనంత దుర్గం కాదు



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మరుగుజ్జు వ్యక్తి
- సీఎంకు మెడలో కండువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చిన వ్యక్తి
- ఇందుకు సంబంధించిన వీడియోను ట్వీట్ చేసిన ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టుల హతం



- ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పుల మోత
- బీజాపూర్ జిల్లాలోని పీడియా అటవీ ప్రాంతంలో ఘటన
- భారీ మొత్తంలో మందుగుండు సామాగ్రి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు
- నాలుగు రోజుల క్రితమే చోటేతుంగాలి అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్
- ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు హతం

వివరాలు 2లో..

### 24 సీట్లు ఇస్తే గాయత్రీ మంత్రం అన్నారు...

# ఇప్పుడు 21 సీట్లకు ఏం చెప్పాలో త్రివిక్రమ్ రాసివ్వలేదేమో!

- బీజేపీతో పొత్తు కుదరకముందు జనసేనకు 24 సీట్లు ఇచ్చిన టీడీపీ
- పొత్తు కుదిరాక 21 అసెంబ్లీ స్థానాలకు కుదింపు
- ఆ 21 మందిలో కూడా 10 మంది టీడీపీ వాళ్లే ఉంటారన్న మంత్రి రోజా

వివరాలు 2లో..



## రేవంత్ రెడ్డీ.. నీస్థాయిని నీవే తగ్గించుకుంటున్నావ్...

### ఇవన్నీ చెబుదామంటే టైమ్ ఇవ్వడంలేదు: వీహెచ్ షాకింగ్ కామెంట్స్



- బీఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి పార్టీలోకి ఆహ్వానించడం సరికాదన్న వీహెచ్
- వారిని పార్టీలోకి తీసుకొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు అన్యాయం చేయవద్దని విజ్ఞప్తి
- పార్టీని తక్కువ సమయంలో బలోపేతం చేసి నాలుగేళ్లలో సీఎం అయ్యారంటూ రేవంత్ రెడ్డిపై ప్రశంసలు

వివరాలు 2లో..




### డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే

## ఇది సాధ్యమయ్యే పనేనా?

### విశాఖ డ్రగ్స్ వ్యవహారంపై షర్మిల వ్యాఖ్యలు

- విశాఖ తీరంలో 25 వేల కిలోల డ్రగ్స్ పట్టివేత
- పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న టీడీపీ, వైసీపీ
- నిఘా వ్యవస్థకు తెలియకుండా డ్రగ్స్ ఎలా వచ్చాయన్న షర్మిల
- సీబీఐ నిగ్గు తేల్చాలని, కేంద్రం సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలని డిమాండ్

వివరాలు 2లో..

# డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే ఇది సాధ్యమయ్యే పనేనా?

బ్రెజిల్ నుంచి ఓ కంటైనర్ లో విశాఖ పోర్టుకు చేరిన 25 వేల కిలోల డ్రగ్స్ ను అధికారులు పట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ డ్రగ్స్ వెనుక ఉన్నది మీరంటే మీరని టీడీపీ, వైసీపీ ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నాయి. దీనిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. విశాఖలో చిక్కిన డ్రగ్స్ పై పరస్పరం నిందలు వేసుకుంటున్నారని మండిపడ్డారు. నిఘా వ్యవస్థకు తెలియకుండా వేల కోట్ల విలువైన డ్రగ్స్ ఎలా వస్తాయని ప్రశ్నించారు. డ్రగ్స్ మాఫియాతో లింకులు లేకుంటే ఇది సాధ్యమయ్యే పనేనా? అని షర్మిల నిలదీశారు. విశాఖ డ్రగ్స్ ఘటనలో నిజం నిగ్గు తేల్చాలని సీబీఐని కోరుతున్నామని, సిట్టింగ్ జడ్జితో కమిటీ వేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంటే ఒకప్పుడు అన్నం పెట్టే అన్నపూర్ణ అని, కానీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి డ్రగ్స్ రాజధానిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ ఏది కావాలన్నా ఏపీనే చిరునామాగా మారిందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ పట్టుబడినా దాని మూలాలు ఏపీలోనే ఉంటున్నాయని అన్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగంలో ఏపీకి నెంబర్ వన్ ముద్ర వేశారని షర్మిల విచారం వ్యక్తం చేశారు. "మొదటి ఐదేళ్లు టీడీపీ, ఆ తర్వాత ఐదేళ్లు వైసీపీ... ఈ పదేళ్లలో ఏపీని డ్రగ్స్ కు కేరాఫ్ అడ్రస్ గా మార్చేశారు. 25 వేల కిలోల మాదకద్రవ్యాలు బ్రెజిల్ నుంచి విశాఖ తీరం చేరితే... మా తప్పేమీ లేదంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్న టీడీపీ, వైసీపీ, బీజేపీ వారికి సిగ్గుండాలి. కేంద్ర, రాష్ట్ర నిఘా వ్యవస్థల సపోర్ట్ లేకుండా వేల కోట్ల విలువైన డ్రగ్స్ ఎలా తీరానికి చేరతాయి? ఇది ఆసియాలోనే అతి పెద్ద డ్రగ్ డీల్ పరిగణిస్తున్నాం" అని షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు.

# కేజ్రీవాల్ అరెస్టును కేసీఆర్ ఖండించడం గురిగింజ నీతే

తన కూతురు కవితను అరెస్ట్ చేసినప్పుడు కేసీఆర్ మాట్లాడలేదని... కానీ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసినప్పుడు బ్లాక్ డే అంటున్నారని... దీని వెనుక మర్మం ఏమిటో చెప్పాలని తాను మాజీ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నానని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రశ్నించారు. దీని వెనుక మతలబు ఏమిటో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ చెప్పాలన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కవిత అరెస్ట్‌కు... తెలంగాణ రాజకీయాలకు, బీజేపీకి, తెలంగాణకు, తెలంగాణ సెంటిమెంట్‌కు ఏమాత్రం సంబంధం లేదని పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంతో కలిసి చేసిన అవినీతికి సంబంధించి కవితను అరెస్ట్ చేశారన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కవిత పాత్ర ఉంది కాబట్టే ఈడీ అరెస్ట్ చేసిందన్నారు. కవితను దృష్టిలో పెట్టుకొని మద్యం కేసు దర్యాప్తు జరగలేదని వివరణ ఇచ్చారు. ఆమ్ ఆద్మీ ప్రభుత్వంలోని అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ దర్యాప్తు జరిగిందని వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్ట్ చేసిన రోజును చీకటి రోజు అని కేసీఆర్ చెబుతుంటే గురివింద గింజ సామెత గుర్తుకు వస్తుందని ఎద్దేవా చేశారు. మద్యం వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలు సంపాదించాలని ప్రయత్నించారన్నారు.

**కేసీఆర్‌కు సవాల్**

ముఖ్యమంత్రులు లిక్కర్ స్కాంకు పాల్పడితే బ్లాక్ డే అవుతుందా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో జరిగిన మద్యం కుంభ కోణానికి... మా కుటుంబానికి సంబంధం లేదని... కేజ్రీవా ల్‌కు, ఆ ప్రభుత్వానికి కూడా ఈ కుంభకోణంతో సంబంధం లేదని మాజీ సీఎం కేసీఆర్ చెప్పగలరా? అని ప్రశ్నించారు. తాను కేసీఆర్‌కు సవాల్ చేస్తున్నానని... మద్యం వ్యవహారంలో ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతికి పాల్పడింది... వందల కోట్లు చేతులు మారాయి... దీనిని నేను ఆధారాలతో నిరూపిస్తాను... కేసీఆర్ కాదని నిరూపించగలరా? అని వ్యాఖ్యానించారు. అమరవీరుల స్థూపం వద్దకు వస్తావా? ప్రెస్ క్లబ్ వద్దకు వస్తావా? చెప్పాలని సవాల్ చేశారు. అయినా మద్యం అంశంపై అమరవీరుల స్థూపం వద్ద చర్చించడం తమకు ఇష్టం లేదన్నారు. మరి కేసీఆర్ వచ్చి కేజ్రీవాల్ తప్పు లేదు... ఆమ్ ఆద్మీ పార్టీ పొరపాటు లేదని చెప్పగలరా? అని నిలదీశారు.

**కేజ్రీవాల్ అరెస్టును అందరూ సమర్థిస్తున్నారు**

బీరు, బ్రాండీ వ్యాపారం చేస్తే... ఆ వ్యాపారంలో అక్రమాలకు పాల్పడితే... ప్రజాధనం దోపిడీ చేస్తే... అందుకు అరెస్ట్ చేస్తే... అక్రమం ఎలా అవుతుందో చెప్పాలన్నారు. తెలంగాణలో దోచుకున్నట్లు ఢిల్లీలో దోచుకోవాలని భావించారని ఆరోపించారు. బీఆర్ఎస్, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు సానుభూతికోసం ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

కానీ సామాన్య ప్రజలు, విజ్ఞులు, మేధావులు అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. కేజ్రీవాల్ అరెస్టును అందరూ సమర్థిస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందని పలికారని... మద్యం అక్రమాలు చూస్తే అది నిజమే అనిపిస్తోందన్నారు. ఇక్కడ కేసీఆర్ ఆచరిస్తే కేజ్రీవాల్ అనుసరించారని ఎద్దేవా చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కవిత చేసిన కుట్రలకు బీజేపీని విమర్శించడం సరికాదన్నారు. ఢిల్లీ మద్యం కేసులో తన కుటుంబ సభ్యులకు భాగస్వామ్యం లేదని కేసీఆర్ చెప్పగలరా? అని ప్రశ్నించారు. ఈ కేసులో పలువురు నిందితులు అప్రూవర్‌గా మారినట్లు చెప్పారు. ఢిల్లీలో తీగలాగితే హైదరాబాద్‌లో డొంక కదిలిందన్నారు.

# రేవంత్ రెడ్డీ.. నీస్థాయిని నీవే తగ్గించుకుంటున్నావ్...

రేవంత్ రెడ్డీ... బీఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి... నీస్థాయిని నీవు తగ్గించుకుంటున్నావ్ అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీ హనుమంత రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై ఆయన తీవ్రఅసహనం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ని గెలిపించారని పేర్కొన్నారు. అలాంటప్పుడు ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను పార్టీలోకి ఎలా తీసుకుంటారు? అని ప్రశ్నించారు. వారిని పార్టీలోకి తీసుకోవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నేతలకు అన్యాయం చేయవద్దని కోరారు. రేవంత్ రెడ్డి వెళ్లి బీఆర్ఎస్ నేతలను పార్టీలోకి ఆహ్వానించడం సరికాదన్నారు. ఆయన తనస్థాయిని తాను తగ్గించుకుంటున్నారన్నారు.

**ఇవన్నీ చెబుతామంటే టైమ్ ఇవ్వడం లేదు**

రేవంత్ రెడ్డిని తాను కలిసి ఇవన్నీ చెబుతామంటే తనకు సమయం ఇవ్వడం లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కూడా కురిపించారు. తక్కువ సమయంలో పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించింది రేవంత్ రెడ్డేనని... అలాగే కేవలం నాలుగేళ్లలోనే ముఖ్యమంత్రి అయిన వ్యక్తి కూడా

ఆయనే అని కొనియాడారు. అలాంటి నీవు... ముఖ్యమంత్రివి అయి ఉండి వారి వద్దకు వెళ్లి ఆహ్వానించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో అక్రమంగా డబ్బులు సంపాదించి ఇప్పుడు మనం అధికారంలో ఉన్నామని చెప్పి వాళ్లు మన వైపు వస్తున్నారని పార్టీ మారుతున్న నేతలను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్ కేడర్‌కు న్యాయం చేయకుండా మన వారిపై కేసులు పెట్టిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో తాము ఎక్కడకు వెళ్లినా కేసులు పెట్టారని మండిపడ్డారు. ఎప్పుడూ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని, వీటిని ఎత్తివేయాలని కోరారు. రేవంత్ రెడ్డి ఒకవైపు కాకుండా రెండువైపుల వినాలని కోరారు. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదని, ఎవరికీ అన్యాయం జరగవద్దనేది తన ఉద్దేశ్యం అన్నారు.

# ఉగాది తర్వాత కేసీఆర్ రోడ్‌షో

- మొదటి పేజి తరువాయి

ప్రకటించాల్సి ఉంది. సికింద్రాబాద్ నుంచి ఎవరిని బరిలో నిలపాలనే దానిపై బీఆర్ఎస్ అధిష్ఠానం తీవ్రస్థాయిలో చర్చలు జరిపింది. రెండు మూడు పేర్లు పరిశీలించినప్పటికీ చివరికి పద్మారావు గౌడ్ పేరును ఖరారు చేసింది. ఆ నియోజకవర్గంలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ కార్యకర్తలతో పూర్తిస్థాయిలో చర్చించిన అనంతరం పద్మారావును ఖరారు చేశారు. ఉద్యమకాలం నుంచి ఇప్పటివరకు పార్టీకి విధేయుడిగా ఉన్న పద్మారావుగౌడ్.. అందరివాడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. సికింద్రాబాద్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన, నిబద్ధత కలిగిన నేతగా ఆ ప్రాంత ప్రజలు, బస్తీ వాసులుందరికీ 'పజ్జన్న'గా సుపరిచితుడైన పద్మారావుగౌడ్‌ను సరైన అభ్యర్థిగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కాగా, తనను లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించిన అధినేత కేసీఆర్‌కు పద్మారావు కృతజ్ఞతలు తెలిపారు.

# రెచ్చగొడితే అందుకు పరిణామాలు తీవ్రంగా ఉంటాయి: సీఎం రేవంత్ రెడ్డికి మంద కృష్ణ హెచ్చరిక

**కేసీఆర్‌లా సీఎం రేవంత్ రెడ్డి తమకు అన్యాయం చేస్తే ప్రత్యక్ష యుద్ధం ఉంటుందని వ్యాఖ్య**

**కేసీఆర్ మాదిరిగా రేవంత్ రెడ్డి తప్పులు చేస్తే ఆ ముఖ్యమంత్రి కుర్చీ కూడా పోతుందని వార్నింగ్**

**కాంగ్రెస్ నేత సంపత్ కుమార్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డేనని ఆరోపణ**

మాదిగలను రెచ్చగొడితే అందుకు పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్‌లా సీఎం రేవంత్ రెడ్డి తమకు అన్యాయం చేస్తే ప్రత్యక్ష యుద్ధం ఉంటుందని... మాదిగల తిరుగుబాటు ఎలా ఉంటుందో భవిష్యత్తులో చూపిస్తామన్నారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మాదిగలు తనకు రాజకీయంగా అండగా నిలిచారని రేవంత్ రెడ్డి చెబుతుంటారని... మరి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధమా? అని ప్రశ్నించారు. మాదిగలకు న్యాయం చేయాలని తాను అడిగితే... న్యాయం చేయకపోగా... తమ సామాజిక వర్గానికే చెందిన వ్యక్తితో కౌంటర్ ఇప్పించారని మండిపడ్డారు.

కేసీఆర్ మాదిరిగా రేవంత్ రెడ్డి తప్పులు చేస్తే ఆ ముఖ్యమంత్రి కుర్చీ కూడా పోతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. తన నల్ల కండువా ఎప్పుడూ మారలేదని... కానీ రేవంత్ రెడ్డి మెడలో ఎన్ని కండువాలు మారాయో తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. సంపత్ కుమార్‌కు టిక్కెట్‌పై ఢిల్లీకి వెళదామని చెప్పారని... కానీ చివరకు ద్రోహం చేశారని ఆరోపించారు. నాగర్ కర్నూల్ లోక్ సభ సీటును సంపత్ కుమార్‌కు కాకుండా మల్లు రవికి ఎందుకు ఇప్పించారో చెప్పాలన్నారు. నిన్న సంపత్ కుమార్ మాట్లాడిన మాటలు ఆయన మనస్సులో నుంచి వచ్చినవి కావన్నారు. రేవంత్ రెడ్డి చిలుక పలుకులు సంపత్ నోట వచ్చాయని ఎద్దేవా చేశారు. సంపత్ ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. తాను బీజేపీకి మద్దతిస్తున్నాననే కారణంతో... మాదిగజాతిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాళ్ల దగ్గర తాను ఉంచానని సంపత్ కుమార్ చెప్పడం సరికాదన్నారు. అంతకుముందు వైఎస్ రాజశేఖరరెడ్డికి కూడా మద్దతిచ్చానని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణకు సహకారం అందించేవారికి మద్దతిస్తానన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేసినప్పుడు మాదిగలు ఆయనకు మద్దతివ్వలేదా? కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకురాలు నిలబడితే ఆమెను గెలిపించేందుకు నేను మద్దతిచ్చాను... అంటే ఆయా సందర్భాలలో మా జాతిని వారి కాళ్ల వద్ద పెట్టినట్లు అవుతుందా? అని మండిపడ్డారు. తనకు రేవంత్ రెడ్డి నుంచి సమాధానం రావాలని డిమాండ్ చేశారు. తన ప్రతి గెలుపులో మాదిగల పాత్ర ఉందని చెప్పిన రేవంత్ రెడ్డి నాగర్ కర్నూలు టిక్కెట్‌ను ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. రేవంత్ ఇప్పటికైనా మాదిగల రుణం తీర్చుకోవాలన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టుల హతం

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి కాల్పులు చోటు చేసుకున్నాయి. శనివారం భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తోంది. ఈ ఘటన బీజాపూర్ జిల్లాలోని పీడియా అటవీ ప్రాంతంలో జరిగింది. ఘటనాస్థలి నుంచి భద్రతా దళాలు భారీ మొత్తంలో మందుగుండు సామాగ్రి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. కాగా, ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన ముగ్గురు నక్సలైట్ల వివరాలను అధికారులు వెల్లడించలేదు. ఇదిలాఉంటే.. నాలుగు రోజుల క్రితం కూడా ఛత్తీస్‌గఢ్‌లోని చోటేతుంగాలి అటవీ ప్రాంతంలో కూడా ఎన్‌కౌంటర్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు.

## 24 సీట్లు ఇస్తే గాయత్రీ మంత్రం అన్నారు... ఇప్పుడు 21 సీట్లకు ఏం చెప్పాలో త్రివిక్రమ్ రాసివ్వలేదేమో!

బీజేపీతో పొత్తు కుదరకముందు తెలుగుదేశం పార్టీ జనసేనకు 24 సీట్లు కేటాయించడం, గాయత్రీ మంత్రంలోనూ 24 అక్షరాలు ఉంటాయంటూ ఆ నిర్ణయాన్ని పవన్ కల్యాణ్ సమర్థించడం తెలిసిందే. అయితే, బీజేపీతో పొత్తు కుదిరాక జనసేనకు 21 అసెంబ్లీ స్థానాలే కేటాయించారు. దీనిపై ఏపీ మంత్రి రోజా సెటైర్ విసిరారు. మొదట 24 స్థానాలు ఇస్తే గాయత్రీ మంత్రం అంటూ పవన్ ఓ డైలాగ్ చెప్పారు. ఇప్పుడు 21 సీట్లు ఇచ్చారు... దీనిపై ఏం చెప్పాలో త్రివిక్రమ్ డైలాగు రాసివ్వలేదేమో!" అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. అయినా, జనసేనకు ఇచ్చిన ఆ 21 సీట్లలోనూ 10 మంది వరకు టీడీపీ నేతలే ఉంటారని రోజా ఎద్దేవా చేశారు. ఇటీవల టీడీపీ, జనసేన ప్రకటించిన జాబితాలు చూసి మా వాళ్లు (వైసీపీ) సంబరాలు చేసుకున్నారు అని వెల్లడించారు. ఏపీలో ప్రధాని మోదీ సభ తర్వాత కూటమి ఓటమి ఖరారైందని అన్నారు. గతంలో తిరుపతి వెంకన్న సాక్షిగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయని రోజా ప్రశ్నించారు. తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ రోజా ఈ వ్యాఖ్యలు చేశారు.

## అస్వస్థతకు గురైన ఏపీ గవర్నర్ నజీర్... వెంటనే ఆసుపత్రికి తరలించిన భద్రతా సిబ్బంది

ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. దాంతో ఆయనను భద్రతా సిబ్బంది వెంటనే విజయవాడ మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గవర్నర్ కు చికిత్స అందిస్తున్నారు. గవర్నర్ అనారోగ్యానికి కారణాలు ఏంటన్నది తెలియరాలేదు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## నేను చేరలేనంత దూరం కాదు... దొరకనంత దుర్గం కాదు

తాను చేరలేనంత దూరం కాదు... దొరకనంత దుర్గం కాదంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఓ మరుగుజ్జు వ్యక్తి ముఖ్యమంత్రిని కలిసి ఆయన మెడలో కండువా కప్పి... పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఆ తర్వాత ఓ దరఖాస్తును ముఖ్యమంత్రి చేతికి ఇచ్చారు. తర్వాత ఆయనతో కలిసి ఫొటో దిగారు. ఇందుకు సంబంధించిన వీడియోను రేవంత్ రెడ్డి షేర్ చేస్తూ ట్వీట్ చేశారు. 'నేను చేరలేని దూరం కాదు దొరకనంత దుర్గం కాదు సామాన్యుడు మనిషిని నేను సకల జన హితుడను నేను.' అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## మార్చి 24 జాతీయ సంతాప దినం: పుతిన్

- మొదటి పేజి తరువాయి

క్రోకస్ సిటీ హాల్‌లో జరిగిన దాడిని అనాగరిక ఉగ్రవాద చర్యగా పేర్కొన్నారు. కాల్పులు జరిపిన 11 మంది దుండగులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ చర్యకు పాల్పడిన నేరస్థులు ఉక్రెయిన్ వైపు వెళ్లారని, ఉక్రెయిన్ ఈ దాడి వెనుక ఉందని పుతిన్ ఆరోపించారు. అయితే ఉక్రెయిన్ మాత్రం ఆ దాడితో తనకు ఏ సంబంధం లేదని ఖండిస్తోంది. ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి పుతిన్ వ్యాఖ్యలపై స్పందించారు. అయితే క్రోకస్ సిటీ హాల్ లో జరిగిన కాల్పుల్లో ఉక్రెయిన్ ప్రమేయం లేదని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి వాదించారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు షాక్.. ఈడీ కస్టడీ 3 రోజులు పొడిగింపు

ఢిల్లీ లిక్కర్ కేసులో ఏడు రోజుల ఈడీ కస్టడీ ముగియడంతో ఎమ్మెల్సీ కవితను అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కవితను మరో 5 రోజుల కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం కవిత కస్టడీని మూడు రోజులు పొడిగించింది. అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ. కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ అన్నారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడిగినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. మరోవైపు కవిత తన అరెస్టు అక్రమం అని పేర్కొన్నారు. కావాలనే తనను ఈ కేసులో ఇరికించారని చెప్పారు. కోర్టులో హాజరయిన తర్వాత బయటకు వచ్చే క్రమంలో మీడియాతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు.

## రాముల వారిని దర్శించుకున్న మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్.అనంతరం మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అష్ట ఐశ్వర్యలతో విరజిల్లాలని కోరారు. వారి వెంట మాజీ గ్రంధాలయ ఛైర్మన్ బొగల శ్రీనివాస్ రెడ్డి గారుమాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేష్, నాయకులు అంగోత్ బలరాం నాయక్, భూక్యా రంగా, కిషన్ నాయక్, నరేష్,రాము తదితరులు ఉన్నారు...

## మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కి ఇచ్చే నిజమైన నివాళి.

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సభ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లకు నేటి యువత ఇచ్చే నిజమైన నివాళి అని డివైఎఫ్ఐ మాజీ భద్రాచలం ఉమ్మడి డివిజన్ అధ్యక్షులు బందారు శరత్ బాబు అన్నారు. శనివారం నాడు డివైఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి బందారు శరత్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ రాజు గురు సుకుదేవులు సామ్రాజ్యవాద మతోన్మాదులకు వ్యతిరేకంగా తమ ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. అతి చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల స్ఫూర్తితో దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక బలహీన వర్గాల పైన దాడులు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో యువత స్ఫూర్తితో ఆలోచించి మతోన్మాద బిజెపి పార్టీని ఓడించేందుకు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు ఉపాధ్యక్షులు వాకధాన్ని మురళీకృష్ణ పట్టణ నాయకులు అజయ్ కుమార్ శ్రీను రాజేష్ వంశీకృష్ణ పృథ్వి గౌతమ్ తేజ తదితరులు పాల్గొన్నారు

## రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: కొల్లాపూర్ మండలం రామ్ నాయక్ తండాకి చెందిన దశరథం కుమారుడు రమేష్ శుక్రవారం మధ్యాహ్నం హైద్రాబాద్ బహదూర్ గూడెంలో కాంట్రాక్టు వర్క్ చెపిస్తుండగా బిల్డింగ్ పైనుంచి ప్రమాదవశాత్తు క్రింద పడి మరణించారు ఈ విషయం తెలుసుకున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి శనివారం ఉదయం హైద్రాబాద్ ఉస్మానియ హాస్పిటల్ కి వెళ్లి రమేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు రానున్న రోజుల్లో అండగా ఉంటానని ఆయన అన్నారు

## ఘనంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ జన్మదిన వేడుకలు..




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ శ్రేణులు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తో కేక్ కట్ చేయించి,కమిటీ సభ్యులందరూ కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ,
సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు..
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు...

# మహిళా శ్రామిక శక్తితో భువనమ్మ మాట మంతి



సీ కే న్యూస్ :తిరుపతి జిల్లా గూడూరు మండలం లో %ూ%5 హోటల్ నందు టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి మాట్లాడుతూ నేను రాజకీయాలు మాట్లాడటానికి కాదు రాజకీయ స్పీచ్ లు ఇవ్వడానికి కాదు నాకు ఆ రెండు ఎప్పుడు అలవాటు లేదు నేను మీలో ఒక స్త్రీగా మాట్లాడుతాను నన్ను మీ అమ్మగా అక్కగా చెల్లెలుగా భావిస్తారని ఇక్కడికి వచ్చాను ప్రతి మహిళ బాధలు సుఖాలు నేను పంచుకోవడానికి ఇక్కడికి వచ్చాను. అని ఆమె అన్నారు. మహిళలు తన సొంత కాళ్ళ మీద నిలబడితే అది గౌరవం సమాజానికి గొప్పతనం నేను ఇంట్లో నుండి కాలు బయట పెట్టే దాన్ని కాదు కానీ నేను ఒక సంస్థని నడుపుతున్నాను అది హెరిటేజ్ పాల డైరీ ఒక సంస్థ అది ముందుకు నడవాలి అంటే చంద్రబాబు నాయుడు ముందుండి నడిపిస్తున్నారు దానికి నన్ను ఎం డి గా చేశారు పనబాక లక్ష్మి, మాజీ ఎంపీ కొన్ని పాయింట్లు మాట్లాడారు
మహిళలను గౌరవించే ఇల్లు, సమాజం సుఖ సంతోషాలతో ఉంటుంది. మహిళలను తమ కాళ్లపై తాము నిలబడేలా చేసిన వ్యక్తి, దార్శనీకుడు చంద్రబాబు.
మహిళలు కుటుంబ పోషణకు, కుటుంబాన్ని ముందుకు నడిపించేందుకు ఆర్థికశక్తిని సమకూర్చిన వ్యక్తి చంద్రబాబు.
మహిళలకు మరింత బలాన్ని చేకూర్చేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.
రానున్న కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడానికి ఇప్పటికే పలు పథకాలను చంద్రబాబు ప్రకటించారు.
సూపర్ సిక్స్ పథకాలతో పేదింటి మహిళలు సంతోషంగా ఉండాలని చంద్రబాబు సంకల్పించారు.
రానున్న ఎన్నికల్లో మహిళలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి.
చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే మహిళలకు రక్షణ, సంక్షేమం లభిస్తుంది.పాశం సునీల్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనోవేదనకు గురై చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను నేరుగా కలిసి వారిని ఓదార్చాలని భువనేశ్వరి ఉక్కు సంకల్పం తీసుకున్నారు.
గూడూరులో మహిళలు వైసీపీ పాలనలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.
వారు ఎదుర్కొంటున్న సమస్యలను భువనమ్మతో చెప్పుకునేందుకు వచ్చారు.
మహిళల సమస్యలు తీర్చేది కేవలం చంద్రబాబు ప్రభుత్వమే. రానున్న కాలంలో మహిళలంతా చంద్రబాబుకు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు అని సునీల్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గిరిజన బిడ్డకు సామాజిక సేవలో కమల్ పురస్కార్ అవార్డ్!

సీ కే న్యూస్ :వివరాల్లోకి వెళ్ళితే వెయిల్ ఫౌండేషన్ వారు డాక్టర్ పీటర్ నాయక్ సామాజిక సేవలను గుర్తించి కమల్ పురస్కార్ వార్డ్ తో సత్కరించారు.
డాక్టర్ పీటర్ నాయక్ లకావత్, గౌరవ చైర్మన్ మరియు పీటర్ నాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, శక్తివంతమైన తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు. సమాజానికి ఆయన చేసిన విశేషమైన సేవలు ప్రతిష్ఠాత్మకమైన కమల్ రత్న పురస్కార్ 2024 అవార్డుతో గుర్తించి, సత్కరించారు అతనికి గౌరవ వెయిల్ ఫౌండేషన్ ద్వారా ఈ విశిష్ట ప్రశంస పత్రం కూడ అందించారు. డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ సాంఘిక సంక్షేమ రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా, దర్శనికునిగా, నాయకుడుగా, డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ తన జీవితాన్ని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితం చేశారు. అందుకు వారి త్యాగపూరితమైన సమర్పణ జీవితానికి వెయిల్ ఫౌండేషన్ ద్వారా వారి సేవల్ని గుర్తించి ప్రశాంశించడం మా సంస్థకే చాలా గర్వకారణం. గౌరవ డాక్టర్ పీటర్ నాయక్ గారు మాకు ఈ అవకాశం ఇచ్చినందుకు సంతోషిస్తున్నాను.
సమాజంపై సానుకూల ప్రభావం. పీటర్ నాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆయన ముందున్నారు
లెక్కలేనన్ని వ్యక్తుల జీవితాలను మార్చిన అనేక కార్యక్రమాలు ఆయనకు మంచిపేరును తెచ్చిపెట్టాయి. అతని తిరుగులేని అంకితభావం అనేకులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సామాజిక పని పట్ల నిబద్ధత అతనికి అతని తోటివారి మరియు వారి ఇద్దరి ప్రశంసలు మరియు గౌరవాన్ని సంపాదించిపెట్టింది.
అతను సేవ చేసే సంఘాలు. కమల్ రత్న పురస్కార్ 2024 అవార్డు డా నాయక్ కు నిదర్శనం లకావత్ యొక్క అచంచలమైన అంకితభావం మరియు నిస్వార్థ సేవ ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం గుర్తించడమే కాదు, అతని అత్యుత్తమ విజయాలు అతని అడుగుజాడల్లో అనుసరించడానికి ఇతరులకు ప్రేరణగా కూడా పనిచేస్తాయి.
సామాజిక కార్యరంగంలో డాక్టర్ నాయక్ లకావత్ యొక్క


KAMAL RATNA PURASKAR 2024
Award Declaration

Dr. Peter Naik Lakavath
Telangana State

March 20, 2024

Dr. Peter Naik Lakavath, the esteemed chairman and founder of the Peter Naik Charitable Trust, hails from the vibrant state of Telangana. His remarkable contributions to society have been recognized and honored with the prestigious Kamal Ratna Puraskar 2024 Award, bestowed upon him by the esteemed Veyil Foundation. This distinguished accolade has been bestowed upon Dr. Naik Lakavath in recognition of his exceptional work in the field of social welfare. As a visionary leader, Dr. Naik Lakavath has dedicated his life to uplifting the underprivileged and making a positive impact on society. Through the Peter Naik Charitable Trust, he has spearheaded numerous initiatives that have transformed the lives of countless individuals. His unwavering commitment to social work has earned him the admiration and respect of both his peers and the communities he serves. The Kamal Ratna Puraskar 2024 Award is a testament to Dr. Naik Lakavath's unwavering dedication and selfless service. This prestigious honor not only recognizes his outstanding achievements but also serves as an inspiration to others to follow in his footsteps. Dr. Naik Lakavath's tireless efforts in the realm of social work have undoubtedly made a significant difference in the lives of those in need, and his recognition with this esteemed award is a well-deserved testament to his exceptional contributions.

Chandrasekhar KN
Award Committee

KAMAL RATNA PURASKAR 2024

John Thomas
Chairman

+91 9400412349
+91 9400712349
info@veyilfoundation.com
www.veyilfoundation.com
#52/01/13
Bengaluru KA 560088

అవిశ్రాంత కృషి నిస్సందేహంగా గణనీయమైన కృషి చేసింది. అవసరమైన వారి జీవితాలలో తేడా, మరియు ఈ గౌరవ అవార్డుతో అతని గుర్తింపు సమాజంలో బాగా అతని అసాధారణమైన రచనలకు తగిన నిదర్శనం. అని కమల్ కమిటీ మరియు థామస్ ప్రశంసపత్రంలో పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, నాకు ఉన్నా సామాజిక స్పృహను గుర్తించి అవార్డు ప్రశంసపత్రం అందించినందుకు వెయిల్ ఫౌండేషన్ యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు.
అనంతపురం డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ సామాజిక సేవలో ఇది నాలుగోవ అవార్డు కావడం వలన మాకు చాలా గర్వంగా ఉందని స్థానికులు ఆనందోత్సవాన్ని వ్యక్త పరుస్తూ, డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ కు శుభాకాంక్షలు తెలిపారు..

## భద్రాచలం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం....

- మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,భద్రాచలంలో డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ . అనంతరం వారు మాట్లాడుతూ అనదు ఎంపీగా కేంద్ర మంత్రి గా ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశానని, ఈసారి మళ్లీ సోనియమ్మ టికెట్ ఇచ్చి పంపించిందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని మీడియా ద్వారా ప్రజలకు కోరారు.
ఈ సమావేశంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు...

## బదిలీపై వెళుతున్న జె.వి.ఆర్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కు సత్కారం.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించి సాధారణ బదిలీపై కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ కు బదిలీ అయిన వెంకటాచారి కి జే.వి.ఆర్ మైన్ సెక్యూరిటీ సిబ్బంది స్థానిక గెస్ట్ హౌస్ లో ఘన సత్కారం ఏర్పాటు చేశారు. నూతన జె.వి.ఆర్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్, కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, ఎస్.ఓ.యం పి.నరసింహారావు సమక్షంలో సెక్యూరిటీ సీనియర్ ఇన్స్పెక్టర్ ఆజాముద్దీన్ తన సిబ్బందితో వెంకటాచారిని శాలువాతో సత్కరించి జ్ఞాపక అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల పట్ల ప్రవర్తన తీరు, కార్మికుల మౌలిక సదుపాయాలు, బొగ్గు వెలికితీతలో ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటాచారి కనపర్చిన ఉన్నతమైన తీరును సిబ్బంది కొనియాడారు.
ఈ కార్యక్రమంలో జమేదర్ శ్రీనివాసరావు, మల్లేష్, సెక్యూరిటీ సిబ్బంది రవీందర్ రెడ్డి, కె.వి.వి సత్యనారాయణ, జోసెఫ్, కనకయ్య, సుధాకర్, పెరుగు రాంబాబు, కుమార్ ప్రైవేట్ సూపర్వైజర్లు గుర్రం రామకృష్ణ, కొక్కెర గడ్డ నగేష్, పాలకుర్తి సుందర్ రావు ప్రభుత్వ మరియు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణీయ పాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం!!!



- భగత్ సింగ్ 93వ వర్ధంతిలో వక్తల ఉద్ఘటనలు!!!

సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 23:దేశంలో బ్రాహ్మణీ య పాసిజానికి వ్యతిరేకంగా మోడీ తీసుకొస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా యువకులు ప్రజలు ఉద్యమించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి భారత కార్మిక సంఘాల సమైక్య(%×ఖీఖ%) జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు పిలుపు నిచ్చారు
ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయం లో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు అనంతరం జరిగిన సభలో లో వారు మాట్లాడుతూ దేశం కోసం నూనూగు మీసాల వయసులో దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలన కు వ్యతిరేకంగా ఉరికంభన్ని ముద్దాడిన విప్లవ విరకిశోరం అని కొనియాడారు భగత్ సింగ్,రాజగురువు, సుకదేవు,లు బ్రిటిష్ ప్రభుత్వనికి ముచ్చేమటలు పట్టించిన వీరులు అన్నారు.
నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ విధానాలు ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నాయని విమర్శించారు., దీనికి 400సీట్లు ఎవ్వండి మేము రాజ్యాంగాన్ని మారుస్తామనడానికి నిదర్శనమని అన్నారు.మతం పేరుతో రాజకీయాన్ని చేస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు.సనాతన ధర్మం పేరుతో మనృుతి అమలు చేయడానికి పూనుకుంటున్నారు.దేశము లో ప్రజాస్వామ్యాన్ని రద్దు చేయాలని పూనుకుంటుంది . ఈడి , సీబీఐ పేరుతో దాడులు చేస్తూ రాష్ట్రాలలో ఉన్న బిజెపి వ్యతిరేక వ్యక్తుల పై దాడులు నిర్వహిస్తూ భయానక వాతావరణం నెలకొల్పుతూ తిరిగి అధకారంలోకి రావడానికి పన్నగలు పన్నుతున్నదని ఆరోపించారు, వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతాంగం మీద ఉక్కు పాదం మోపడం సిగ్గుచేటని అన్నారు కావున భగత్ సింగ్ స్ఫూర్తి తో మోడీ తీసుకొస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా యువకులు ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో కే. అడవయ్య, ఇక్కీరి సహదేవ్, మామిడాల సోమయ్య నేరేడు స్వామి టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి ఇక్కిరి శ్రీను,ఇ. బీరయ్య పంజాల మురళి పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ నాయకులు మామిడాల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,** భద్రాచలం పట్టణం మరియు వార్డులలో సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులలోనే గ్రామ పంచాయతీ సిబ్బంది వేసే విధంగా సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే గ్రామ పంచాయతీలోని రికార్డ్స్ అన్ని సక్రమంగా నిర్వహించాలని, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మరియు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

శనివారం నాడు భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయము గ్రామ పంచాయతీ, ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ,వైకుంఠ దామం, యుబి సెంటర్లోని ఖాళీ స్థలం ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బందిపై ఉన్నందున, ఎప్పటికప్పుడు చెత్తని సేకరించి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రత్యేకించి కేటాయించిన డంపింగ్ యార్డులోనే వేసే విధంగా చూడాలని, గ్రామ పంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామపంచాయతీ సిబ్బంది ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డులలో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది, సంబంధిత ఈవో, జూనియర్ పంచాయతీ సెక్రెటరీ, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ,ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకు పోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి అంటు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రాచలం పట్టణంలోని మరియు వార్డుల లోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని ఆయన అన్నారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వానికి సంబంధించిన ఖాళీ స్థలాలు ఎన్ని ఉన్నాయి వాటి జాబితా తయారు చేయాలని, గ్రామపంచాయతీ పరిధిలో నడుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లు సక్రమంగా నడిచే విధంగా చూడాలని, వైకుంఠధామంలో ఫెన్సింగ్ ప్లాట్ఫారం పాడైపోవడం వలన వాటిని మరమ్మత్తులు చేయడానికి దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన అన్నారు. తడి చెత్త ,పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తిచేయాలని, భద్రాచలం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినచందాయి పేట తాజా మాజీ సర్పంచ్





**సీ కే న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 23:** లయన్స్ క్లబ్ పల్లెర్ల రవీందర్ గుప్త జన్మదిన వేడుకలు బర్త్ డే కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి సత్కరించిన చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం ఆయన స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు అధ్వర్యంలో ప్రముఖులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు బర్త్ డే భాయ్ పల్లెర్ల రవీందర్ గుప్త చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ జానకిరామ్ సి.అర్, తూప్రాన్ లయన్స్ క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ ఎం.డి అఫ్సర్, రాము, రవి, ఆకుల రమేష్, గడ్డం ప్రశాంత్ కుమార్ లు కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ 6వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ శ్రీమతి పల్లెర్ల జ్యోతీ రవీందర్ గుప్త గారి

జన్మ దినోత్సవం సందర్భంగా తూప్రాన్ పట్టణం తో పాటు పుట్టి పెరిగిన సొంత గ్రామం చందాయిపెట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు తన మిత్ర బృందం తో కలిసి రవి సెట్ జన్మదిన వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని అన్నారు. ఒక సంవత్సరం పూర్తయి తరువాత సంత్సరంలో అడుగు పెట్టె సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఈ జన్మదిన ఉత్సవాన్ని జరుపుకోవడం విశేషం అన్నారు. ఈ పుట్టిన రోజున కేక్ కట్ చేయడం, చుట్టూ దీపాలు వెలిగించిన కేకును కోసి తోటి వారికి పంచడం వల్ల జీవితంలో మరపురాని అనుభూతి కలుగుతుంది అని అన్నారు. తాము కూడా ఇదే విధంగా రవి సెట్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించామన్నారు. తమ పుట్టిన రోజు నాడు తోటి విద్యార్థులకు, స్నేహితులకు, ఉపాధ్యాయులకు, బంధువులకు మిఠాయిలు పంచి పెట్టి వేడుకలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు. రవీందర్ గుప్త వచ్చిన వారందరి నుంచి పుట్టిన రోజు శుభాకాంక్షలు పొందడం వారి పూర్వ జన్మ సుకృతం అని తెలిపారు. తల్లిదండ్రులు నుంచి ఇంకా ఆప్తులైన పెద్దల నుంచి ఆశీస్సులు అందుకోవడం శుభసూచకం అన్నారు. తూప్రాన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తన్మయత్వంతో ముక్త కంఠంతో హ్యాపీ బర్త్ డే టు యు రవి సెట్ అంటి చేసిన అపూర్వమైన సంఘటన మర్వలేనిధి. తూప్రాన్ లో ప్రత్యేకంగా తయారు చేయబడిన కేక్ పై హ్యాపీ బర్త్ డే టు యు రవి సెట్ అని అక్షరాలతో అలంకరించబడి ఉన్న కేక్ ను సాంప్రదాయకంగా మ్యాజిక్ లైట్ వెలిగించి విజయవంతంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ జానకిరామ్, తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజు, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహ, లయన్ డాక్టర్ అఫ్సర్, రాము, రవి, ఆకుల రమేష్, గడ్డం ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ డైరీని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 23 :**తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ( టి జే యు) 2024 డైరీ ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట పట్టణం తన నివాసంలో శనివారం రోజున ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిగా ఉండాలని,కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు పెద్దపీట వేస్తుందని,జర్నలిస్టుల సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులు అందరికీ న్యాయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్,యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు చిమ్మని రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పై అబ్బండాలు వేయడం సరైన పద్ధతి కాదు



- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రజలను ఎప్పుడూ కూడా ఇబ్బంది పెట్టలేదు
- ప్రజల అభివృద్ధి కొరకే పని చేశారు తప్ప వేరే ఆలోచన చేయలేదు
- కొత్తూరు నుండి షాద్ నగర్ వరకు రోడ్డు వెడల్పు చేసిన దానిలో ఏ ఒక్కరికి కూడా నష్టం కలిగించలేదు
- కొందరు రాజకీయ నాయకులు మేము ప్రజలకు ఇబ్బందులు కలిగించారు అనడం సరైన పద్ధతికాదు
- ప్రెస్ మీట్ లో బి.ఆర్.ఎస్.నాయకులు

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : మార్చి 23 ( సి కె న్యూస్ )** షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తన పదవి కాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను చేపట్టారని శ్రీనగర్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ... కొత్తూరు నుండి షాద్ నగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు చేసే పనులలో భాగంగా ప్రజలకు వారి ఇండ్లకు గాను వారి వ్యాపార లకు గాను వారి స్థిరాస్తులకు గాను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రజల ఆస్తులను భంగం కలిగిస్తూ రోడ్డు విస్తరణ పనులను చేపట్టిందని కొందరు రాజకీయ నాయకులు పత్రికల ద్వారా అనడం ఏమాత్రం సరైన పద్ధతి కాదని అన్నారు.మాజీ ఎమ్మెల్యే కొత్తూర్ నుండి షాద్ నగర్, షాద్ నగర్ చౌరస్తా నుండి వై జంక్షన్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు 112.75 కోట్ల రూపాయలతో మంజూరు చేయించారు. కానీ ఎవ్వరి ఇండ్లు కూల్చాలి అని చెప్పలేదు. ప్రజలు, వ్యాపారస్తులు వచ్చి అడిగిన కూడా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఇదే విషయం చెప్పారు. ఎలక్షన్ కోడ్ వల్ల కాంట్రాక్టర్ బిల్ ఆలస్యం అయ్యింది. ఇంతకుముందు షాద్ నగర్ మెయిన్ రోడ్డు వేసినప్పుడు కూడా ఒక్క ఇళ్ళు కూల్చలేదు. అందరి సమ్మతితోనే మెయిన్ రోడ్డు వెడల్పు చేశాం. కొందరు రాజకీయ నాయకులు అఖిలపక్షం మీటింగ్ పెట్టి షాద్ నగర్ చౌరస్తా నుండి వై జంక్షన్ వరకు 45 కోట్లు అని వక్రీకరించారు.. సెంట్రల్ లైటింగ్, డివైడర్, అధునాతనంగా తీర్చిదిద్దడానికి 45 కోట్లు అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మంజూరు చేయించారు అని తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మరియు పట్టణ అధ్యక్షుడు నటరాజన్, కౌన్సిలర్ వెంకట్రాం రెడ్డి, జీ. టి. శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ ఒగ్గు కిషోర్, చీపిరి రవి యాదవ్, మైనార్టీ నాయకులు సలీం,బీఆర్ ఎస్ యువనాయకులు గుండు అశోక్ ,వెంకట్ గుప్తా,కొండే మల్లేష్ , కంది రాఘువేందర్ గౌడ్, శీలం శ్రీకాంత్, దూసుకల్ అశోక్, విజయ్, హన్మంత్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

## అన్నదాన కార్యక్రమానికి 5వేలు ఆర్థిక సహాయం అందజేసిన బి శ్రీతన్ రెడ్డి



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : మార్చి 23 ( సి కె న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యులు స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. ఫరూక్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాఘువేందర్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మొగలిగిద్ద రంగదాముల గ్రామానికి చెందిన బి శ్రీతన్ రెడ్డి అన్నదాన కార్యక్రమానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారికి పూలమాలలతో సన్మానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, వసంత రావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, క్యాసెట్ శ్రీనివాస్, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బ్రిటిష్ వలస వాదుల గుండెల్లో సింహ స్వప్నం , భగత్ సింగ్

## ఘనంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి

## డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు డి. ఈశ్వర్



**సీ కే న్యూస్ ప్రతినిధి,పెంట్లవెల్లి:**స్వాతంత్ర సంగ్రామ దిశను మార్చిన యువ కిశోరం సర్దార్ షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతినీ శనివారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమంలో పాల్గొని కేవలం 23 ఏళ్ల వయసులోనే ఈ దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ మరియు అతని సహచరులు రాజగురు, సుఖదేవ్,అన్నారు. భగత్ సింగ్ ఆర్థిక సమానత్వమే కాకుండా సామాజిక అసమానత్వానికి మూలమైన కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించాడని అన్నారు. యువత మనువాద భావజాలపై అన్యాయాలపై స్పందించాలని దోపిడీ అక్రమాలు అన్నిటిపై నిత్యం పోరాడుతూ భగత్ సింగ్ మార్గంలో నడవాల్సిన అవసరం నేడు యువతపై ఉన్నదని అన్నారు . ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు, ఎల్ల గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరుణ్, లక్ష్మయ్య, శ్రీకాంత్, మహేష్, నవీన్, చిట్టెమ్మ చందు, లింగం శివ, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ లో కొల్లాపూర్ వాసులను పరామర్శించిన మంత్రి జూపల్లి

## రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**వీపనగండ్ల మండలం వల్లభాపూర్ గ్రామానికి చెందిన బలరాం రోడ్ ప్రమాదానికి గురై నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న వారిని శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు కొల్లాపూర్ పట్టణానికి చెందిన బిచ్చన్న గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు వారిని మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు వనపర్తి జిల్లా సీపీయం పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన జబ్బార్ ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో బాధపడుతూ నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారు వారిని మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు కొల్లాపూర్ మండలం లచ్చనాయక్ తాండా గ్రామానికి చెందిన రమేష్ నాయక్ ఉస్మానియా హాస్పిటల్ లో ఉంటూ తుదిశ్వాస విడిచారు మంత్రి జూపల్లి కృష్ణారావు వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# రూ.3కోట్ల అప్పు చేసి వ్యాపారి పరారు.

**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**అధిక వడ్డీ ఇస్తానని నమ్మించి ఓ వ్యాపారి రూ. 3కోట్ల అప్పు తీసుకుని పరారైన ఘటన సత్తుపల్లి మండల పరిధిలో జరిగింది. సత్తుపల్లి మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గంగారంలో జ్యువెల్లరీస్ షాపు, వస్త్ర దుకాణాలు పెట్టాడు. తాళ్లమడ గ్రామంలో చికెన్, మటన్ షాపులనూ నడిపాడు. తాళ్లమడ, సత్తుపల్లి, గంగారం, బేతుపల్లి, పాకలగూడెం తదితర గ్రామాలకు చెందిన వారి వద్ద అధిక వడ్డీలు ఇస్తానని నమ్మించి, సుమారు రూ. 3కోట్ల మేర అప్పులు తీసుకున్నాడు. అప్పులు ఇచ్చిన వారికి డబ్బులు తిరిగి ఇవ్వకుండా గ్రామం నుంచి వారం క్రితం అదృశ్యమయ్యాడు. బాధితులు సదరు వ్యక్తిపై సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# పార్టీ బెలూన్స్ ఎల్బీనగర్ లో ఘనంగా ప్రారంభోత్సవం



సి కె న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్)
ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
ఎల్బీనగర్ మెట్రో పిల్లర్ నెంబర్ 1681 ఆంజనేయ స్వామి టెంపుల్ పక్కన పార్టీ బెలూన్స్ షాప్ ను ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి పార్టీ బెలూన్స్ ను ప్రారంభించారు ప్రొప్రైటర్ నరసింహ మాట్లాడుతూ మా దగ్గర బర్త్డే కు సంబంధించిన బెలూన్స్ హెూమ్ డెకర్స్, పార్టీ సప్లై ,వెడ్డింగ్ అనివర్సరీ కు సంబంధించిన బ్యాలెన్స్ ఈవెంట్ ప్లానర్ అన్ని రకాలు ఆర్డర్లపై ప్రోగ్రామ్స్ చేయబడును మరిన్ని వివరాల కోసం ప్రొప్రైటర్ నరసింహ సంప్రదించగలరు

# తుమ్మల నరసయ్య సేవాసమితి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామం లో తుమ్మల నర్సయ్య సేవ సమితి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దమేర లక్ష్మమ్మ కు అందచేయడం జరిగింది.
ఈ కార్యక్రమం లో కిసాన్ సేల్ జిల్లా నాయకులు బండారు నర్సింహా రెడ్డి మండల నాయకులు తుమ్మల శ్రీనువాస్.
మాజీ ఎంపీటీసీ పోలేపక చంద్రయ్య.మత్స్యగిరి గుట్ట మాజీ డైరెక్టర్ కాసిరాబోయిన లింగయ్య యాదవ్.మండల ఓబీసీ అధక్షుడు చిల్కమర్రి కనకచారి. హైస్కూల్ మాజీ చైర్మన్ జినుకాల మల్లేశం. హైస్కూల్ ప్రైమరి మాజీ చెర్మన్ ఆవుల అంజయ్య తుమ్మల సంతోష్. బండారు మైహిపాల్ రెడ్డి. కోడితల లక్ష్మయ్య కాసిరాబోయిన నర్సింహా వేముల ఎట్టయ్య పిట్టల సుధాకర్ వెలిమినేటి సంతోష్ బత్తిని వెంకటేష్ కొయ్యగుర మధు మీసాల మత్సగిరి నల్ల రామచంద్రు పోలేపక మహేష్ ఎర్ర సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు



సికె న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్)బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రశ్నించే ప్రజా గొంతుక నాగోల్ కార్పొరేటర్ సురేందర్ యాదవ్ కు అభిమానులు భారీ ఎత్తున పాల్గొని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం ఉద్దేశించి సురేందర్ యాదవ్ మాట్లాడుతూ మీ ఆశీస్సులు మీ అభిమానం ఎల్లకాలం ఉండాలని కార్యకర్తలను కోరారు

# మండల్ ప్రజా పరిషత్ లో సర్వసభ్య సమావేశం



చేగుంట సీ కే న్యూస్.మార్చి 23 : మెదక్ జిల్లా చేగుంట మండలంలో ని మండల ప్రజా పరిషత్ భవనంలో నేడు సర్వసభ్య సమావేశం నిర్వహించినారు. ఈ సర్వసభ్య సమావేశంలో మండలంలోని గ్రామ సెక్రెటరీలకు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతిజ్ఞ చేయించినారు. ప్రతిజ్ఞ పార్లమెంట్ ఎన్నికల విషయంలో నియమావళి మేరకు నా యొక్క ఓటు హక్కు వినియోగించుకుంటానని మరియు నాతోటి సహచరులకు ఓటు హక్కు అవగాహన కల్పించి ఓటు హక్కు వినియోగించడంలో నా వంతు కృషి చేస్తానని ప్రమాణము చేయుచున్నాను అని పంచాయతీ సెక్రెటరీ లచే చేగుంట మండల ఎంపీడీవో ఎమ్మార్వో ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ చిన్నారెడ్డి, ఎమ్మార్వో గియాజ్ ఉన్నిసా బేగం, ఏపీవో శ్వేతా, ఎపిఎం లక్ష్మీ నర్సమ్మ, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, గోడౌన్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ AS దినేష్ కుమార్.



23 మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )సార్వ త్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం ఒంగోలు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఈవియం గోడౌన్ లను పరిశీలించారు నాడు ఒంగోలు, భాగ్యనగర్ నందుగల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ దినేష్ కుమార్ , ప్రకాశం జిల్లా కు సంబందించిన,ఒంగోలు, %ాచీ% పాడు, కొండేపి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, యర్రగొండపాలెం, దర్శి , 8 నియోజకవర్గల సంబందించిన ఈవీఎం లు %ఎఎ% ప్యాడ్స్, కంట్రోల్ యూనిట్స్, బ్యాలేట్ యూనిట్స్ లను గుర్తింపు పొందిన రాజకీయపార్టీ ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు,గోడౌన్ లోపల పరిస్థితి ని కూడా పరిశీలన చేశారు, ఈవీఎం లతో పాటు %ఎఎ% ప్యాడ్స్, వాటి పరిస్థితి ని తనిఖీ చేసారు. బాక్స్ ల పైన నెంబర్లు, బాక్సుల లోపల ఈవీఎం నెంబర్లు సరిగ్గా ఉన్నది లేనిది తనిఖీ చేశారు,ఈకార్యక్రమంలో,ట్రైని కలెక్టర్ సౌర్యామన్ పాటిల్,జిల్లా ఎలక్షన్ సెల్ సూపరెంటెండ్, శ్రీనివాసరావు,, పొలిటికల్ పార్టీల తరుపున,వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, వైసీపీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, టీడీపీ నుండి కాలీషా బేగ్ , బీజేపీ బసినేపల్లి రాజశేఖర్,కాంగ్రెస్..%ాఖ% రసూల్, సిపిఎం. సయ్యద్ అనిఫ్,రఘురామ్, %దీూ% యర్రయ్య,మరియి , రాజశేఖర్ రెడ్డి,ఉపేంద్ర, నవీన్, రంగారావు , జిల్లా ఎన్నికల సెల్ అధికారులు పాల్గొన్నారు.

# శివం నిత్య అన్నధాన నూతన సంచార వాహనం ప్రారంభం..



23మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి( పెంచలయ్య )శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని శివం నిత్య అన్నదాన క్షేత్రంలో నూతన సంచార వాహనం ( ఆటో)ను పారిశ్రామికవేత్త మండువ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంఘ సేవకుడు మారెళ్ళ సుబ్బారావు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి శివం శరణాలయంలో ఘనంగా నిర్వహించారు పేదలకు అన్నదానం తో పాటు వృద్ధులకు పండ్లు కాయలు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మారెళ్ళ సుబ్బారావు నగరంలో ఎన్నో సమస్యల మీద పోరాడుతున్నారని సేవా కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తున్నారని ఈరోజు ఆయన పుట్టినరోజు సందర్భంగా శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంచార వాహనం ప్రారంభించి అన్నార్తులకు నిరంతరం అన్నదానం అందించడం మానవత్వంతో కూడిన పనిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండవ సుబ్బారావు. షేక్ మహబూబ్. మండవ లావణ్య. కోసూరి శ్రీదేవి. వడ్డెంపూడి సుజాత నూక తోటి శరత్ బాబు. కొమ్మి రమణయ్య. అడుసుపల్లి వెంకట్రావు. రెడ్ క్రాస్ నరసింహారావు. నేరెళ్ల శ్రీనివాసరావు. సుబ్బు. చౌదరి .మన్నం శేషయ్య. చిక్కాల కిరణ్ కుమార్ శ్రీనివాస్. నాగాంజనేయులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి తెలిపారు.

# వర్క్ షాప్ లో పాల్గొన్న టీడీపీ నేతలు



23మార్చి సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న తెదేపా నేతలు పాల్గొన్నారు
అసెంబ్లీ మరియు పార్లమెంటు అభ్యర్థుల కీలక భేటీలో పాల్గొన్న అన్ని నియోజకవర్గాల నాయకులు
తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల వర్క్ షాప్ లో పాల్గొన్న నంద్యాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యన్.ఎం డి ఫరూక్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి పాల్గొన్నారు
ఈరోజు విజయవాడలో పార్టీ ఆఫీసు నందు తెలుగుదేశం పార్టీ ఎంపీ ఎమ్మెల్యే పోటీ చేయబోయే అభ్యర్థులతో కీలక భేటీ అయ్యారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు, న్యాయ సలహాలు ఇచ్చే న్యాయవాదులు, జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు వర్క్ షాప్ నందుపాల్గొన్నారు. ఈ మీటింగ్ లో నారా చంద్రబాబునాయుడు ఎన్నికలపై చాలా ఫోకస్ అభ్యర్థులకు ప్రత్యేక సూచనలు సలహాలు అందించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో పోటీ చేయబోయే అభ్యర్థులందరూ వ్యూహ ప్రతి వ్యూహాలు ఎలా రాజకీయాలు ఎదుర్కోవాలి గెలుపును ఆస్వాదించే విధంగా దిశా దశ నిర్దేశించారు. అదేవిధంగా నామినేషన్లు వేసే అప్లికేషన్స్ పైన మరియు అఫడవిట్స్ లో ఎలక్షన్ కమిషన్ సూచించిన విధంగా అన్ని అంశాలు తప్పులు లేకుండా అదేవిధంగా ఏవైనా కేసులు ఉంటే అందులో పొందుపరచాలి, అందుకు సంబంధించిన కేసు ల వివరాలతో సెక్షన్లు అన్నిటిని కూడా పొందుపరచాలి చాలా సుదీర్ఘంగా వర్క్ షాప్ నందు చంద్రబాబు నాయుడు కట్టుదిట్టమైన అన్ని అంశాలను నాయకులకు అభ్యర్థులకు రాష్ట్ర కార్యదర్శులకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, బనగానపల్ల

# ఘనంగా భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతి.

- సిపిఐ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో.
- కాగడాల ప్రదర్శన.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.
మతోన్మాదులనుండి దేశాన్ని కాపాడుకోవడమే విప్లవ వీరులకు ఇచ్చే ఘన నివాళి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ దేశం కోసం దేశ స్వతంత్రం కోసం సిరిప్రాయంలోనే ఉరుతాలను ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల 93వ వర్ధంతిని సత్తుపల్లి లో ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ దేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ ముష్కర్లను ఇచ్చిన మహెూన్నత వ్యక్తులు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ సిరుప్రాయంలోని ప్రాణాలను లెక్కచేయకుండా బ్రిటిష్ పార్లమెంట్ భవనం పై బాంబులు వేసి తమ నిరసన తెలియజేసిన యోధులని క్షమాబిక్ష పెడతామని బ్రిటిష్ వాడు రాయబారం పంపిన తిరస్కరించి వృథాలను ముద్దాడిన మహెూన్నతమైనటువంటి విప్లవ వీర్లు ఈ ప్రపంచానికి వారు ఆదర్శమని వారు చూపిన మార్గంలోనే మనం పైనించాలని నేడు భారతదేశంలో మతోన్మాదులు సెలవిగుతున్నారని బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు ఈ దేశాన్ని ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని ఈ దేశ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని దాని ఎదుర్కొనే రాబోయే ఎన్నికల్లో బిజెపి మతత్వ ఓడించడమే లక్ష్యంగా భారత పౌరులు పనిచేయాలని అందుకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు యువజన సమాఖ్య కార్యకర్తలు సిద్దంగా ఉండాలని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులు ఈ దేశం ఈ ప్రపంచం ఉన్నంతకాలం వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వారు చూపిన అడుగుజాడల్లో నడిచి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడటమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని దండు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి రైతు సంఘం నాయకులు రామకృష్ణ రావి నారాయణరావు ఏఐవైఎఫ్ నాయకులు ఎస్ కే హమీద్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రామలక్ష్మి సిపిఐ నాయకులు పాలకుర్తి వీరయ్య మహిళా సమైక్య డివిజన్ నాయకులు ఎస్.కె రంజాన్ బి యువజన సమాఖ్య నాయకులు బొంకూరి అజయ్ బెజవాడ నరేంద్ర సిపిఐ నాయకులు ఎస్కే లాల్ మహమ్మద్ నాయకులు ఫుట్పాత్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు ఖమ్మంపాడు సత్యనారాయణ ఆటో యూనియన్ నాయకులు సిరుకు కేశవరావు కృష్ణ దయామణి తులసిమ్మ జ్యోతి రమణ మరియమ్మ వెంకటేశ్వరరావు ప్రభాకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు.



సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)
ఎన్నికల్ల నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోనుటలో ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని భరోసా కల్పిస్తు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు
ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి, ఐపియస్., ఆదేశాల మేరకు జిల్లాలో టంగుటూరు , మార్కాపురం టౌన్ , చంద్రశేఖరపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలు మరియు పలు ప్రాంతాల్లో కేంద్ర పోలీసు బలగాలతో సివిల్ పోలీసులు గ్రామాల్లోని ముఖ్యమైన మార్గాల్లో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయముగా ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుంటుందని, ఎన్నికలను సజావుగా, సాఫీగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# 3.5 కేజీల కణితి అపరేషన్ ద్వారా తొలగింపు



సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)
స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ యస్.వి. గీతికా రెడ్డి గర్భాశయం నుండి దాదాపు 3.5 కేజీల కణితిని ఎంతో క్లిష్టమైన శస్త్ర చికిత్స ద్వారా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, పొదిలిలో ఇప్పటివరకు అనితర సాధ్యం అయిన దానిని సుసాధ్యం చేసి పొదిలి ప్రాంత ప్రజలకు ఆరోగ్య రక్షగా మరోసారి నిరూపించుకున్న మన ఉడుముల ఆసుపత్రి. వెంకటాయపాలెంకు చెందిన వెంకటమ్మ అనే 38 సంవత్సరముల మధ్య వయసు స్త్రీకి ఇటువంటి అరుదైన శస్త్ర చికిత్సను డాక్టర్ గీతిక రెడ్డి గారి ఆధ్వర్యంలోని వైద్య బృందం నిర్వహించారు. ఇటువంటి శస్త్ర చికిత్సకు అవసరమైన పూర్తిస్థాయి మత్తు వైద్య నిపుణులు కూడా మన ఆసుపత్రిలో అందుబాటులో ఉంచడం ఉడుముల వారి సేవా చింతనకు నిదర్శనం.

# 30 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,** భద్రాచలం టౌన్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా నుంచి కూనవరం మీదుగా హైదరాబాద్ కు వెళుతున్న కార్ ను తనిఖీలు చేస్తుండగా 30 కేజీల గంజాయి మరియు రెండు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీస్ బృందం ౹శా.

# భగత్ సింగ్ ఆశయాల పై పోరాడుదాం.

- న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పాల్వంచలో కాగడాల ప్రదర్శన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,**కామ్రేడ్ భగత్ సింగ్ రాజు గురు సుకుదేవుల 93వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ పట్టణం నటరాజ్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకులో కాగాడాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ పరాయి దేశ పాలన దోపిడిని వ్యతిరేకించాలని నూనూరు మీసాల వయసు నందు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిస్తూ వీరోచితంగా పోరాడిన యోధుడని వారన్నారు. నాడు భగత్ సింగ్ రాజు గురు సుకుదేవులు ఏ హక్కుల కోసం అయితే పోరాడి సాధించుకున్నారు నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ హక్కులను ప్రశ్నించే గొంతుకులను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతుందని వారు అన్నారు నేడు యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతులకు మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి కార్పొరేట్ షర్టులకు వ్యవసాయ రంగాన్ని అప్ప చెబుతున్నారని వారన్నారు. ఈ భగత్ సింగ్ వర్ధంతి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం రైతుల నల్ల చట్టాలను వ్యతిరేకిద్దాం అనే నినాదాలతో భగత్సింగ్ ఆశయాలకై పోరాడాలని వారి పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్వంచ సబ్ డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వీరమల్ల ఉమా డివిజన్ నాయకులు కొండపైన సత్యనారాయణ మంకెన వెంకటేశ్వర్లు నాయకులు వీరమల్ల మల్లయ్య,ఎర్రం శ్రీను దూలయ్య నరేష్ సురేష్ వినోద లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సమాజంలోని అసమానతల పై కొట్లాడాలి.

- మతోన్మాదానికి వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యా, ఉపాధికై విద్యార్థులు, యువకులు పోరాడాలి.
- ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,**షాహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి వై ఎఫ్ ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక మంచికంటి భవన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లిక్కి బాలరాజు,కాళంగి హరికృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం విద్యార్థులతో మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులోనే బ్రిటీష్ సామ్రాజ్యవాదుల దాస్య శృంఖలాల నుండి భారతదేశం విముక్తి కోసం చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన యువకి శోరాలు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు వారి పోరాట చరిత్రను కనుమరుగు చేసి మతం పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయ అధికారాన్ని కొనసాగించాలని చూస్తున్న బీజేపీని గద్దె దింపడమే భగత్ సింగ్, రాజ గురు ,సుఖ దేవ్ లకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. వారి స్ఫూర్తితో సమాజంలోని అంతరాలపై పోరాడాలన్నారు. 76 యేండ్ల తర్వాత మరలా నాటి బ్రిటీష్ వ్యతిరేక పోరాటం తరహాలో మరో స్వాతంత్ర్యోద్యమానికి నాంది పలకాల్సిన సమయ మిదనీ, బ్రిటీష్ నిర్బంధకాండ నుంచి భగత్‌సింగ్ ఆవిర్భవించినట్లుగానే నేడు బీజేపీ మతోన్మాద వ్యతిరేక పోరాటంలో నుంచి చరిత్రను తిరగరాసే కొత్త తరం ఆవిర్భవిస్తుందనీ,అయితే ఈతరం ఎటువైపు నిలబడాలో నిర్ణయించుకోవాలనీ, భగత్‌సింగ్‌లా పోరాడి దేశ సమైక్యతను కాపాడాలా? సంఘ్ పరివార్‌లా దేశ విచ్ఛిన్నకులుగా మారాలా? భగత్‌సింగ్ సాక్షిగా మార్పునకు స్వాగతం పలికే తరానికి ఇది చరిత్ర విసురుతున్న సవాల్ అని అన్నారు. భగత్‌సింగ్ రాజకీయ జీవితం సుమారు ఏడేండ్లే అయినా, ఈ స్వల్ప రాజకీయ జీవిత కాలంలో విప్లవ దార్శని కతనీ, సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ చైతన్యాన్నీ, విస్పష్టమైన సోషలిస్టు లక్ష్యాన్ని చాటడంతో పాటు వాటిని సాధించటానికి అవసరమైన అంకురిత దీక్షా తత్వాన్నీ, త్యాగ నిరతిని భగత్ సింగ్ ప్రదర్శించాడనీ, కానీ ఆయన విప్లవస్ఫూర్తిని నేటి పాలకులు విస్మరించే పనిలోనే ఉన్నారనీ, తన ప్రతి రాజకీయ దశలోనూ నిజమైన లౌకికవాదిగా జీవించిన భగత్ సింగ్‌ను లౌకికవాదిగా స్మరించని బీజేపీ పాలకులు సావర్కర్‌ని ఒక వీరునిగా ప్రదర్శిస్తున్నారనీ, తన జీవిత కాలంలో మూడుసార్లు బ్రిటీష్ పాలకులకు, రెండుసార్లు కాంగ్రెస్ వారికి లొంగుబాట్లు ఇచ్చి జైలు నుండి బయటపడాలని చూసిన సావర్కర్, త్యాగజీవి భగత్‌సింగ్‌కు సాటిగా ఎలా నిలవగలుగుతాడనీ ప్రశ్నించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సమాజంలోని అసమానతలపై కొట్లాడాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా క్రిష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల నియామకాలపై అపోహలు తొలగించాలి.

**ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఇన్ ఛార్జ్ ఎస్ ఓ టు జి ఎం జే వెంగళరావుకి వినతిపత్రం అందజేత.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చ్ 23,**ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ ల నియామకాలపై నజరానాల అపోహలు తొలగించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఇన్ చార్జ్ ఎస్ ఓ టు జి ఎం జె వెంగళ రావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా (ఎస్ అండ్ పీ సీ) ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ మురళి మ్యాన్ పవర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రస్తుత టెండర్ కొనసాగుతోంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల 15 పోస్ట్ ల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి పరుగు పందెంతో పాటు ఇతర అర్హత పరీక్షలు నిర్వహించారు నిర్వాసితులు స్థానికులు ప్రామాణికంగా ఈ పరుగు పందెం నిర్వహించారు ఎలాంటి సిఫారసులకు తావు లేదని ప్రతిభ పాటవాలు ఆధారంగా మాత్రమే నియామకాలు ఉంటాయని కూడా సదరు ఏజెన్సీ వారు నిరుద్యోగులను నోటిఫికేషన్ ద్వారా నమ్మబలి కారు కాంట్రాక్టర్ నిర్వహించిన పోటీ పరీక్షలో అర్హత సాధించిన వారు గత 50 రోజులుగా ఉపాధి పిలుపు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి కానీ గత రెండు రోజులుగా ఈ విభాగంలో జరుగుతున్న పరిణామాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి అర్హత పొందిన వారిలో కొద్దిమందికి మాత్రమే ఉపాధి కల్పించారని స్థానికేతరులు మరియు అర్హత పరీక్షలో పాల్గొనని వారే ఎక్కువమందిని పనిలోకి తీసుకుంటున్నారని దీనికి తెర వెనుక సెక్యూరిటీ డిపాజిట్ ల పేర నజరానాలు వేల రూపాయలు చేతులు మారుతున్నాయని ప్రచారం జరుగుతోందని దీనిపై సింగరేణి యాజమాన్యం దృష్టిపెట్టాలని మాకు సంబంధం లేదు నియామకాలు కాంట్రాక్టర్ కి సంబంధించినవి తప్పించుకునే ప్రయత్నం చేయకుండా సింగరేణి సి అండ్ ఎండి ఎన్ బలరాం నాయక్ లక్ష్యం అవినీతి రహిత సింగరేణి కార్యక్రమంలో భాగంగా మరియు సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా ఈ ప్రాంత నిర్వాసిత స్థానిక నిరుద్యోగ యువతకు కనీసం కాంటాక్ట్ కార్మికులుగా నైనా అవకాశం ఉండేలా నజరానాలకు తావు లేకుండా ఉపాధి కల్పించాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యానికి ఉందని అభిప్రాయ పడుతున్నామన్నారు, దయచేసి ఈ సమస్యపై ఏరియా యాజమాన్యం సత్వరమే దృష్టి పెట్టాలని ఉపాధి కోల్పోయిన సింగరేణి వార్డ్ బాయ్ లకు , సర్వం కోల్పోయిన సింగరేణి నిర్వాసితులకు, ప్రభావిత మరియు సింగరేణి కార్మికుల వారసులకు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఏరియా సింగరేణి యాజమాన్యాన్ని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షుడు ఏ మంగీలాల్, విద్యాసాగర్, సాంబశివరావు గోపి తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచ మండలాన్ని సమగ్రాభివృద్ధి చేస్తా కూనంనేని.

- తొగ్గూడెం వద్ద ముర్రేడు వాగు పై చెక్ డాం నిర్మించి తీరుతాయి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.
- కూనంనేని సమక్షంలో తొగ్గూడెం మాజీ సర్పంచ్ బాదావత్ శాంతి, 150 కుటుంబాలు సి.పి.ఐ లో చేరిక.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,**పాల్వంచ మండలాన్ని సమగ్ర అభివృద్ధి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని తొగ్గూడెం, జగన్నాధపురం గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పాల్వంచ మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక రచించి ఉన్నామని, త్వరితిగతిన అభివృద్ధి పనులను పూర్తి చేయబోతున్నట్లు తెలిపారు. తొగ్గూడెం వద్ద ముర్రేడు వాగుపై చెక్ డాం నిర్మించి రైతులకు రెండో పంటకు నీరు అందించే బాధ్యత తనదైనని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అందరి సహకారంతో అభివృద్ధి చేసుకున్నామని, ఇప్పుడు మరింత అభివృద్ధి సాదించేందు కు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం తొగ్గూడెం మాజీ సర్పంచ్ బాదావత్ శాంతి, 150 కుటుంబాలు సిపిఐ లో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి కూనంనేని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాష, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, దుర్గిరాల సుధాకర్, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, వైఎస్ గిరి, జర్పుల మోహన్, భూక్య సక్రు, రాందాస్, చందులాల్, ఎస్కె పాషా, రామకృష్ణ, జకరయ్య, బాదావత్ శ్రీను, సత్యనారాయణ, వీరస్వామి, కాంగ్రెస్ నాయకులు కొండా వెంకన్న, నందా నాయక్, బాదర్ల జోషి, గంధం నరసింహారావు, కొండం పుల్లయ్య, రామ్మూర్తి, భూక్య గిరి ప్రసాద్, బాలాజీ, మాజీ సర్పంచ్ అనిత తదితరులు పాల్గొన్నారు.



# గుండ్లగుడెం లో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు...





**సి కే న్యూస్ (సంపత్)ంమార్చ్ 23 :** ఎనిమిదవ తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం గ్రామములో నీ సి.ఎస్.ఐ హై స్కూల్ గ్రౌండ్ లో శనివారం మరియు ఆదివారాలు రెండు రోజులు క్రీడా పోటీలు జరుగుతున్నాయి.ఈ క్రీడా పోటీలలో 20 జిల్లాల నుండి 400 మంది సబ్ జూనియర్ బాలలు పాల్గొన్నారు.ఇట్టి ప్రారంభ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు సురేష్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ధనుంజయ్ పాల్గొన్నారు.ఈ పోటీలకు పరిశీలకులుగా ఒలంపిక్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం నుండి పూల నాగయ్య పరిశీలకులుగా పాల్గొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్,శోభన్ బాబు,అభిషేక్,రేణుక,ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి లు ఉన్నారు.ఈ టోర్నమెంట్ కు ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరేశం,మాదాను జోసఫ్,మధుసూదన్,నరేష్ నాయక్,ఉభయ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు నాతి మల్లేశం,ఏ.మల్లేష్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జటప్రోలు గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ ఎక్కడా...?




**నేటికీ గ్రామానికి రాని స్పెషల్ ఆఫీసర్**

**గ్రామంలో పలు సమస్యలపై ప్రజల ఆరాటం**

**ప్రస్తుతం గ్రామంలో నీటి సమస్యపై అల్లాడుతున్న గ్రామస్తులు**

**వారం రోజులుగా అల్లాడుతున్న పట్టించుకోనీ అధికారులు**

**అసలు స్పెషల్ ఆఫీసర్ ఎవరో తెలియని పరిస్థితిలో గ్రామ ప్రజలు**

**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో గత వారం రోజుల నుంచి గ్రామంలో ఉన్న గాంధీనగర్ (దోసకాయల పేట) గ్రామస్తులు త్రాగు నీరు మిషన్ భగీరథ నీళ్లు రాకా ఎన్నో ఇబ్బందులు లు ఎదుర్కొంటున్నారు గ్రామంలో వారం రోజులవుతున్నా ఎవరు కూడా పట్టించుకోని పరిస్థితి గ్రామంలో కనిపిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో గ్రామాలకు నియమించిన ప్రత్యేక అధికారి నేటి కీ గ్రామాన్ని సందర్శించని పరిస్థితి ఉందని , గ్రామస్తులు అల్లాడిపోతున్నారు. అసలు గ్రామానికి ప్రత్యేక అధికారి ఎవరో తెలియని పరిస్థితిలో గ్రామస్తులు ఉన్నారని తెలుస్తుంది గ్రామంలో గ్రామ వాట్స్ యాప్ గ్రూప్ లలో గ్రామస్థులు వారి వారి ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు అలాగే గ్రామంలో ఉన్న పంచాయితీ కార్యదర్శి కూడా ఎలాంటి చర్య తీసుకోవడం లేదనీ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణమే గ్రామంలో ఉన్న సమస్యలు పట్టించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో గ్రామానికి నియమించిన ప్రత్యేక అధికారి తక్షణమే గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు తెలిపారు

# విద్య వేత్త తాడూరు చంద్రయ్య అకాల మరణం తీరని లోటు....

**ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి**

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 23:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని కుమ్మరి వాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త, ట్రస్మా రాష్ట్ర నాయకులు తాడూరు చంద్రయ్య ఈరోజు తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్ రెడ్డి, రాష్ట్ర స్పోక్ పర్సన్ చింతల రామ్ చందర్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు డా.పగిడాల జలంధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.మిర్యాల దుర్గాప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు గాదే సోమిరెడ్డి, ట్రస్మా మాజీ జిల్లా అధ్యక్షులు మెరుగు మధు, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పాల కుర్ల వెంకటేశం, కాసుల వెంకటేశం, రంగన్న, తోటకూరి యాదయ్య, చంద్రశేఖర్, మల్లం వెంకటేశం,



వెంకటేశం తదితరు పాల్గొన్నారు.

# కంటోన్మెట్ నియోజవర్గం మాదిగ కులానికి చెందిన డా.పిడమర్తి రవికి కేటాయించాలి.

**మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ:: మోదుగు. జోగారావు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ కూడలిలో మాదిగ జే.ఏ.సి.నాయకులతో అత్యవసర సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగు.జోగారావు మాట్లాడుతూ... కాంగ్రెస్ ఒకే వర్గానికి ఎం.పి.,ఎం.యల్. ఏ.స్థానాలు కేటాయించ కుండా సామాజిక న్యాయం పాటించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థి ఉద్యమాన్ని నడిపి, తెలంగాణ స్వరాష్ట్ర కలగా ఉన్న, రాష్ట్రాన్ని సాధించిన మాదిగ వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిడమర్తి.రవికి కంటోన్మెట్ నియోజవర్గ అసెంబ్లీ స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినారు. కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం అమలు అవుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేసినారు.ఈ సమావేశంలో కాశిమల్ల.రమేష్,ఎం.సురేష్, కే.వెంకన్న, రాజేష్, కుమార్ పాల్గొన్నారు

# జర్నలిస్టుల పట్ల కేంద్రం మొండి వైఖరి విడనాడాలి.

- మీడియాకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.
- టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 23,**మీడియా రంగాన్ని కేంద్ర ప్రభుత్వం నానాటికి నిర్వీర్యం చేస్తున్నదని, జర్నలిస్టుల పట్ల కేంద్రం అనుసరిస్తున్న మొండివైఖరిని విడనాడాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయు అనుబంధం) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. భద్రాద్రి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్ట్ షాహిద్ భగత్ సింగ్, శివరాం రాజ గురు, సుఖదేవ్ థాపర్ లు అమరత్వం పొందిన సందర్భంగా వారి వర్ధంతి ని పురస్కరించు కొని చేపట్టిన దేశవ్యాప్త ఆందోళన, నిరసన కార్యక్రమాల డిమాండ్స్ డే పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి ఆర్డీవో డి.మధుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం విషయంలో కేంద్రం ద్వంద వైఖరిని ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతమవు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు, పేద ప్రజల పట్ల అనేక కథనాలు రాసి సమస్యలను పరిష్కరించడంలో సాయం అందిస్తున్న జర్నలిస్టులు నిత్యం సమస్యల సుడిగుండంలో కాలిపోతున్నారని వాపోయారు. బ్రిటీష్ పాలన నుండి దాస్య శృంఖలాలను తెంచి దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించాలనే తపన, కసితో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి, బ్రిటీష్ అధికారులను ఎదిరించి పార్లమెంటులోనే బాంబులు వేసి, ప్రాణాలను బలిపెట్టి అసువులు బాసి అమరత్వం పొందిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవు లు స్వేచ్ఛ కోసం చేసిన త్యాగం నేటికీ ఏనాటికి మరువరానిదని కొనియాడారు. స్వాతంత్రం పొంది స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నా ఇంకా జర్నలిస్టులు సంక్షేమం, హక్కుల విషయంలో కేంద్రంతో కొట్లాడాల్సి రావడం మీడియా రంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత ధోరణికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్ తో పాటు నేషనల్ కౌన్సిల్ మెంబర్ దుద్దుకూరు రామారావు, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్ రావు, జిల్లా నాయకులు జునమాల రమేష్, రాజేష్ , బాపట్ల మురళి, తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ కు భారత రత్న అవార్డు ప్రకటించాలి.

- మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకుందాం ముత్యాల విశ్వనాథం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు.
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజు గురు 93వ వర్ధంతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,**బ్రిటీష్ పరాయి పాలకుల భరతమాత విముక్తి కోసం నూనూగు మీసాలతో ఉరికయ్యని ముద్దాడిన షాహిద్ భగత్ సింగ్ కు భారత రత్న అవార్డును ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వర రావు భవన్ లో భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజు గురు లు 93వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము ఆయన మాట్లాడుతూ భారత్ దేశానికి స్వాతంత్ర్యం కోసం ఈ దేశ ప్రజలును, యువతను ఏకం చేసి స్వాతంత్ర సంగ్రామంనీ ముందికు తీసుకొని వెళ్లటంలో కీలకపాత్ర పోషించిన భగత్ సింగ్ కు భారత రత్న అవార్డు ప్రకటించకుండా పాలకులు ఆయన పోరాట పటమను అవమానిస్తున్నారని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యం ముసుగులో నియంతృత్వ దేశంగా మారింది అన్నారు. పదిశాతం మంది ధనికులు తొంబై శాతం మంది దరిద్రులూ ఈ దేశంలో ఉన్నా కూడా ఆర్థిక స్థితి గతుల్లో ప్రపంచానికే మార్గ దర్శకం మన దేశం ఉన్నట్లు పాలకులు ప్రపంచానికి చూపటం దౌర్భాగ్యం అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి ప్రాణాలను సైతం అర్పించిన వీర కిశోరాలు షాహిద్ భగత్ సింగ్, సుకుదేవ్, రాజు గురు స్పూర్తిగా ఈ దేశం లౌకిక వ్యవస్థను కాపాడుకోవడం కోసం, మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని కోరారు. అమరుల ఆశయాలు ముందుకు తీసుకు వెళుతూ వారు కలలు కన్న దేశాన్ని నిర్మించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, దుర్గిరాల సుధాకర్, సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, వర్క అజిత్, మన్నెం వెంకన్న, వైఎస్ గిరి, ఎస్కే పాషా, రామకృష్ణ, జకరయ్య, సత్యనారాయణ, వీరస్వామ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ టికెట్ బీసీ లకు ఇవ్వండి

దీప్ దాస్ మున్షి ని కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),మార్చ్ 23,**
బీసీ లకు ప్రాధాన్యత ఇస్తామన్న ఏఐసీసీ మాటను దృష్టిలో ఉంచుకుని, పార్టీ కోసం తాను చేసిన పనులను గుర్తించి ఖమ్మం పార్లమెంట్ టికెట్ తనకు కేటాయించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి దీప్ దాస్ మున్షిని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 3 జనరల్ స్థానాల్లో 2 సీట్లు ఓసి లకే ఇచ్చారని, పొత్తులో భాగంగా సిపిఐ కు ఇస్తే అది కూడ ఓసిలకే ఇచ్చారని దాంతో ఖమ్మం జిల్లా రాజకీయాల్లో బీసీలకు ప్రాధాన్యం దక్కడం లేదనే భావనలో బీసీ ఉపకులాలకు చెందిన వారు బాధపడుతు న్నరన్నారు. గతంలో కొత్తగూడెం అసెంబ్లీ టికెట్లు వస్తుందనుకున్న సమయంలో పొత్తులో భాగంగా సిపిఐ కు ఇచ్చారని తెలిపారు. గాంధీ భవన్ లో తెలంగాణ ఇంచార్జి ను కలసి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిస్థితిని వివరించి బీసీ సామాజిక వర్గానికి చెందిన తనకు ఖమ్మం పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని కోరారు.

# బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా మేకల మల్లారెడ్డి

- నియామక పత్రాన్ని అందజేసిన మంత్రి ఉత్తమ్
- పార్టీ ప్రతిష్టతకు నిరంతరం కృషి చేస్తా
- మేకల మల్లారెడ్డి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 23 :**గరిడేపల్లి మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల మల్లారెడ్డి కీ నేరేడుచర్ల,పాలక వీడు , గరిడేపల్లి మండలాల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా శనివారం నియమకపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి పిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ కటకం రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజిగౌడ్ మాజీ సర్పంచ్ ముప్పారు వెంకటేశ్వర్లు చింతల వెంకటేశ్వర్లు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు



# చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలి




సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 23:**చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ ల కుట్రలను తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్ మఠంపల్లి మండల కార్యదర్శి మాలోతి బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ
ఈనెల 15వ తేదీన రాష్ట్రంలో రజాకార్ సినిమా విడుదల అయింది. ఈ సినిమాలో వీర తెలంగాణ విప్లవ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన వాస్తవికతను పూర్తిగా వక్రీకరించి ప్రస్తుత సమాజానికి తప్పుడు సమాచారాన్ని అవాస్తవాలను జోడించి పోరాట యోధులను మరియు అన్ని కులాల అమరులను కించపరిచే విధంగా మరియు మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించిన ఈ సినిమాను తక్షణమే నిలిపివేయాలని సెన్సార్ బోర్డు ఈ సినిమాను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత 70 సంవత్సరాల క్రితం హైదరాబాద్ నిజాం రాజ్యంలో రజాకార్లు జమీందారుల దేశముఖ్లు దౌర్జన్యాలకు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు నాయకత్వంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వీర తెలంగాణ విప్లవ సాయువిత రైతాంగ పోరాటాన్ని జరిగింది. ఈ పోరాటం విజయవంతంగా పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమి పేద ప్రజలకు పంచడం జరిగింది.3 వేల గ్రామాలకు గ్రామ రాజ్యంగా ఏర్పాటు చేసి స్త్రీ పురుషులకు సమాన హక్కులు కనీస వేతనాలు కుల వివక్షతను సాధించారు. ఇట్టి మహోత్తరమైన పోరాటంలో కుల మతాలకు హిందూ ముస్లిం అని తేడా లేకుండా దొరల గడిల మీద యుద్ధం ప్రకటించారు. ఈ పోరాటంలో సుమారు 5000 మంది ప్రాణ త్యాగం చేశారు. ఇంతటి వాస్తవాలను మరుగున వేసి భూ పోరాటంలో చాకలి ఐలమ్మ నువ్వు మాత్రమే ఒక ఘటన చూపించి మొత్తం ప్రపంచ ప్రఖ్యాతి గా ఇచ్చిన పోరాట స్వభావాన్ని పూర్తిగా వక్రీకరించారు. ఈ సినిమా బిజెపి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయాలు లబ్ధి పొందే విధంగా సినిమా తీశారు హిందూ ముస్లింల మధ్య పోరాటంగా చిత్రీకరించి ప్రస్తుత తరాలకు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

- ప్రాణం పోయినా మనసులో దేశంపై ప్రేమ చావదు
- మట్టిలో కలిసిన నా శరీరం నుండి ఈ దేశం పరిమళమే వస్తుంది
- అన్న భగత్ సింగ్
- రగిలే నిప్పు కణిక భగత్ సింగ్
- ఎర్రమల్ల హుస్సేన్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 23:**ఊగరా ఊగరా ఉరికంబమందుకుని ఊగరా ఊగితే శత్రువుకు దడదడ అంటూ నినదించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని యర్రమల్ల హుస్సేన్ అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో భగత్ సింగ్ 96వ వర్ధంతి వేడుక యర్రమళ్ళ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మాల మాదిగ కూడలిలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా యర్రమల హుస్సేన్ మాట్లాడుతూ 23 ఏళ్లకే దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడు
భగత్ సింగ్ ఈ పేరు వింటే చాలు భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుందని ఆయన ఆలోచనలు, ఆశయాలు, ఆవేశం ఎంతోమంది యువతకు స్ఫూర్తిదాయకం. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే ధీరుడు భగత్ సింగ్ సెప్టెంబర్ 28వ తేదీన జన్మించిన ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడాడు. 1931, మార్చి 23న రాత్రి 7.30 గంటలకి భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్, రాజ్ గురులను హుస్సైన్‌వాలా జైల్లో బ్రిటీష్ పాలకులు ఉరి తీశారు. ఉరి కంబం ఎదురుగా కనిపిస్తున్నా వారు అధైర్య పడలేదు. చిరునవ్వుతోనే ప్రాణం పోయినా మనసులో దేశంపై ప్రేమ చావదని మట్టిలో కలిసినా నా శరీరం నుండి ఈ దేశం పరిమళ వాసనే వస్తుందని అంటూ మృత్యువును కౌగిలించుకుని దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేశారు. అందుకే భగత్ సింగ్ వర్ధంతిని షహీదీ దివాస్ గా భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్‌గురుల ప్రాణ త్యాగాలను గుర్తు చేసుకుంటున్నమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో యర్రమల పెదకాసి పి ఎస్ సి ఎస్ మాజీ చైర్మన్ దైదరాయలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి శౌరి యర్రమల శ్రీను యర్రమల నాగేష్ ఏసు మల్ల పెద్ద నరసయ్య కాటిపల్లి మల్లేష్ మామిడి కనకరత్నం పేరం దత్తం పీఈటి మాస్టర్ మామిడి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ బాధ్యతగా చూడాలన్నారు- ఐటిడివో పిఓ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,** బూర్గంపాడు మండలం సారపాకలోని పల్లె ప్రకృతి వనం నర్సరీని భద్రాచలం ఐటీడీఏ పీవో, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రతీక్ జైన్ శనివారం సందర్శించారు. మొక్కలకు ప్రతిరోజు నీళ్లు పోసి సంరక్షణ బాధ్యతగా చూడాలన్నారు. అనంతరం వైకుంఠధామం, వార్డుల్లో చేపడుతున్న పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తైయ్యే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈకార్యక్రమంలో ఈవో మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పది కిలోల గంజాయి సీజ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 23,**ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం ఆధ్వర్యంలో భద్రాచలం కూనవరం రోడ్డులో కారులో అక్రమంగా తరలిస్తున్న 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా వల్లెం కుంట గ్రామానికి చెందిన బొమ్మ నితిన్ హైదరాబాదులో ఫుడ్ డెలివరీ బాయ్ గా పనిచేస్తూ గంజాయి కి బానిస అయ్యాడు. డెలివరీ బాయ్ గా తనకు వస్తున్న ఆదాయం తన జల్సాలకు సరిపోకపోవడం తో గంజాయి అక్రమ రవాణా చేసి అధిక డబ్బులు సంపాదించాలి అనుకున్నాడు. ఇందుకు తనలాగే గంజాయి కి బానిస అయినా తన మిత్రులు జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఎనగందుల శశాంక్, వరంగల్ జిల్లా భీమదేవరపల్లి మండలం చంటయ్యపల్లి గ్రామానికి చెందిన భూక్య సంపత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుందాయిగూడెం మండలం రామానుజవరం గ్రామానికి చెందిన శ్రీ రామ్ షణ్ముఖ శ్రీ మరియు మరొక మైనర్ మిత్రులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు.అద్దె కారు ఖమ్మం జిల్లాలో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు ఎక్కువ అయ్యాయి. కనుక తమ సొంత వాహనంలో వెళ్లి పట్టుబడితే ఆర్థికంగా పెద్ద మొత్తంలో నష్టం. కనుక అద్దె కారు అయితే తమకేమీ నష్టం లేదు అని నిర్ణయించుకొని హైదరాబాదులోని చైతన్య పురిలో లాంగ్ డ్రైవ్ అనే సంస్థ కు మూడు వేల రూపాయలు చెల్లించి కారును అద్దెకు తీసుకున్నారు. సుదీర్ఘ ప్రయాణం - జల్సాలుఈ ఐదుగురు కలిసి శుక్రవారం హైదరాబాద్ నుండి బయలుదేరి మధ్యలో గంజాయి మరియు మద్యం తాగుతూ సాయంత్రానికి భద్రాచలం మీదుగా సీలేరు చేరుకున్నారు. అర్ధరాత్రి ప్రయాణం రాత్రిపూట సీలేరు లోని గుర్తు తెలియని వ్యక్తులు వద్ద సుమారు 10 కిలోల గంజాయి ని కిలో 300/- రూపాయల చొప్పున కొని అర్ధరాత్రి సమయంలో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. శనివారం తెల్లవారుజామున ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీం తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడ్డారు. అధికారులు వారి వద్ద నుండి ఒక కారు, ఐదు సెల్ ఫోన్లు, 9.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేసి భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. పట్టుబడిన గంజాయి, మొబైల్ ఫోన్లు, కారు విలువ సుమారు ఆరు లక్షలు ఉంటుంది. తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ రమేష్ మరియు సిబ్బంది బాలు, హరీష్, వెంకట్, సుధీర్, విజయ్ పాల్గొన్నారు.




# యువత బెట్టింగులకు దూ ఉండాలి కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు

**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)** ఐపిఎల్ ప్రారంభ నేపథ్యంలో ఆన్లైన్, ఫోన్లు, తదితర సాధనాలు ఉపయోగించి బెట్టింగులకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు, బెట్టింగులకు పాల్పడే వారు ఎంతటివారైనా కటిన చర్యలు తీసుకుంటామన్నారు, ముఖ్యంగా యువత విద్యార్థులు బెట్టింగులకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.



## విశాఖలో డ్రగ్స్ కేంద్రంగా మారింది,,,

- టిడిపి నేతల ఫోన్లు టైపింగ్ చేయడం దుర్మార్గం,,,
- ఫోన్ ల టాపింగ్ పై ఈసి చర్యలు తీసుకోవాలి,,,
- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్,,,



**అమరావతి మార్చ్ 23 సి కే న్యూస్ :**విశాఖలో జగన్ డ్రగ్స్ కేంద్రంగా మార్చారని డ్రగ్స్ రవాణాలో అడ్డంగా దొరికిపోయి తెలుగుదేశం పై నిందలు వేయటం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు, విజయవాడలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ డ్రగ్ క్యాపిటల్ గా మారిందని గంజాయి హెరాయిన్ కొకైన్ ఏది కావాలంటే అది ఆంధ్రప్రదేశ్ లో దొరుకుతాయని ఆయన అన్నారు, విశాఖలో దొరికిన డ్రగ్స్ నిఘా వ్యవస్థ కు తెలియకుండా ఎలా కోట్లు విలువైన డ్రగ్స్ వస్తున్నాయన్నారు, డ్రగ్స్ మాఫియా తో లింకులు లేకుంటే ఇది సాధ్యమేనా అయ్యే పనేనా అని ఆయన ప్రశ్నించారు, విశాఖలో డ్రగ్స్ ఘటనకులపై లో నిజం నెగ్గి తీర్చాలని సిబిఐ విచారణ జరిపించాలని ఆయన కోరారు, విశాఖ నుండి కోట్ల రూపాయల విలువైన గంజాయి ఇతర దేశాలకు రవాణా అవుతుందని పోలీసులు చూచిచూన్నట్టు ఉండటం దుర్మార్గం అన్నారు, విశాఖ డ్రగ్ రాజధానిగా మారిందని ఆయన అన్నారు, గంజాయి డ్రగ్స్ ఎక్కడ దొరికినా మూలాలు మాత్రం ఆంధ్రప్రదేశ్లోనే ఉంటాయన్నారు గంజాయి కంట్రోల్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే తెలుగుదేశం జన సేన బిజెపి కూటమిలో ఏర్పడ్డాయని రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని ఆయన విమర్శించారు, చంద్రబాబు హయాంలో పేద ప్రజలకు కోసమే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు తెలుగుదేశం నేతల ఫోన్లో జగన్ ప్రభుత్వం టైపింగ్ చెయ్యడం దుర్మార్గమని ఆయన అన్నారు, తెలుగుదేశం నేతల ఫోన్లో టాపింగ్ పై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు ఫోన్లో టాపింగ్ కు పాల్పడిన వారి పై ఈసీ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు విజయవాడలో చంద్రబాబు వర్క్ షాప్ నిర్వహిస్తుంటే ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్స్ ఎందుకు వచ్చారని ఆయన అన్నారు, ఇంటెలిజెన్స్ పోలీసులు రావాల్సిన అవసరం ఏంటని ఆయన ప్రశ్నించారు, ప్రతిపక్ష నేతల ఫోన్లు టాపింగ్ ఎందుకు చేస్తున్నారో తాము ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు

## ఐదేళ్లలో అయ్యన్న చేసింది కొండంత వైసిపి చేసింది గోరంత




**గొలుగొండ, మార్చి 23 సి కే న్యూస్** ఈ రోజు ఏఎల్ పురం లో అభివృద్ధి విషయంలో అయ్యన్నకు చాటిలేదని వైసీపీ చేసింది గోరంతని తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి చిటికెలు తారక వేణుగోపాల్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు తో కలసి మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్ మాట్లాడుతూ ఏ ఎల్ పురం గ్రామంలోనే 55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం బస్సు షెల్టర్ అంగన్వాడి కేంద్రాలు అల్లూరు పార్కు అభివృద్ధి హైస్కూల్లో కంటైనర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వంటి అభివృద్ధి అయ్యన్నపాత్రుడు ఐదేళ్లలో చేశారని అటువంటి నాయకుడను విమర్శించేస్తాయి, ఎమ్మెల్యే గణేష్ కి లేదని కనీసం అల్లూరి పార్కు అభివృద్ధి హై స్కూల్లో కంటైనర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అభివృద్ధి చేయకపోవడం నిదర్శనమని ఎద్దేవా చేశారు. శుక్రవారం గ్రామంలో వంద కుటుంబాలు టిడిపి నుండి వైసీపీలోకి ఎమ్మెల్యే ప్రచారంలో వాస్తవం లేదనివాలంటరీ లు భయభ్రాంతులకు గురి చేసి పథకాలు వచ్చేసాయని తీసుకువెళ్లి సుమారు 54 మందికికండువాలు వేశారని అన్నారు వాస్తవానికి పాము శివ, పసుపులేటి సత్యవతి, తదితరులు వాలంటీర్ల పంపించడంతో మీటింగ్ కి వెళ్ళారని కానీ వాస్తవానికి టిడిపి కార్యకర్తలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఐదేళ్లలో మూడు కిలోమీటర్ల ఆరిలోవ తారు రోడ్డు వేయలేని స్థితిలో ఉండి స్వీట్లు పంచడం తప్ప పనులు మాత్రం చేయడం చేతకాదని ఆరోపించారు. ఎంపీటీసీ రుత్తర శివరామకృష్ణ మాట్లాడుతూ గడపగడపకు కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో రెండు సచివాలయంపు 40 లక్షలు ఇస్తామని చెప్పాలని కానీ ఆ డబ్బులుతో ఏమి అభివృద్ధి చేశారో ఆ నిధులు మంజూరు అయ్యాయా, తినేసారా తెలియలేదు అన్నారు. అయ్యన్నపాత్రుడు 150 పడకల ఆసుపత్రి ఇచ్చారని ఒప్పుకున్నప్పటికీ కనీసం లిఫ్ట్ సౌకర్యం కూడా కల్పించలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని టార్చ్ లైట్ సెల్ఫోను వెలుగులో గెలువలు చేసే పరిస్థితులు ఎమ్మెల్యే ఆయామంలో వచ్చిందంటే అభివృద్ధి ఏ విధంగా ఉందో ప్రజలే అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గొంప వాసు, లగుడు రమేష్ బొడ్డు జమీలు పాల్గొన్నారు.

## నిజమైన స్వేచ్ఛా సమానత్వం కోసం పోరాడిన వీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులు ని- పి.డి.ఎస్.యూ.-పి.వై.ఎల్.




**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 23:**స్వాతంత్రమంటే పాలకులు మారడం కాదు, సమాజంలో అసమానతలు పోయి ప్రతి మనిషీ స్వేచ్ఛగా బతకడం అని చెప్పిన భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాడాల్సిన అవసరం నేటి విద్యార్థి,యువతరం మీద ఉందని ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, పి.డి.ఎస్.యూ.జిల్లా నాయకులు రాచకొండ ఉదయ్ అన్నారు.భారత స్వాతంత్ర్య యోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్, ఉదయ్, శ్రీకాంత్ మాట్లాడుతూ ఇరవై మూడేళ్ళ వయసులో దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించి, నేటికీ యువతరానికి ఆదర్శంగా నిలిచిన మహాయోధులు భగత్ సింగ్ అని, వారి చైతన్య స్ఫూర్తితో దేశంలోని సమస్యలపై ముఖ్యంగా విద్యార్థి సమస్యలపై పోరాడాలని, కుల మతాలకు అతీతంగా ఉండాల్సిన విద్యాలయాలలోకి నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాన్ని చొచ్చుతూ విద్యార్థుల మధ్య మతమనే చిచ్చులు పెడుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థి లోకం అప్రమత్తంగా ఉండాలని, చదువుతూ పోరాడుతూ, చదువుకోసం పోరాడు అనే పి.డి.ఎస్.యూ.నినాదంతో , భగత్ సింగ్ ఇచ్చిన ఉత్తేజంతో విద్యార్థులు తమ చదువులు చదువుతూనే సమాజంలోని సమస్యలపై పోరాడాలని, ఓటు లేని విద్యార్థి మాకు అవసరం లేదన్నట్టుగా రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోల్లో కనీసంగా కూడా విద్యార్థుల కోసం ఎలాంటి హామీలు ఇవ్వడం లేదని, మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యావ్యవస్థను ధ్వంసం చేయడానికి నూతన విద్యా చట్టం 2020ని తీసుకొచ్చిందని దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన తక్షణ కర్తవ్యం విద్యార్థులపై ఉందని అన్నారు.ప్రయివేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ, పేద విద్యార్థులకు పై చదువులు దూరం చేస్తున్న ప్రభుత్వాలను ఎండగట్టాలని, ఉద్యోగ ఉపాధి కల్పనలు లేక యువత పెడదారి పడుతుందని ఇలాంటి ఎన్నో సమస్యలపై స్పందిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని, ఏదైతే భగత్ సింగ్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాడో , ఆ విదంగా దోపిడీ పీడన లేని నూతన సమాజం కోసం విద్యార్థులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సభలో లక్ష్మణ్, సందీప్, ప్రసాద్, సురేష్, షరీఫ్, తిరుపతి, నవీన్,అబ్దుల్, సల్మాన్, భరత్, ఎలెందర్ ,కిషోర్, అజయ్, కిరణ్, మణికంఠ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించిన ప్రకాశం పోలీస్.



ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్న పోలీసులు ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి గొడవలు లేకుండా సజావుగా నిర్వహించేలా గ్రామ ప్రజానీకం సహకరించాలని విజ్ఞప్తి గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు

త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలను పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సందర్శించి గ్రామాల్లోని ప్రజానీకంతో మమేకమై అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి ఎలాంటి గొడవలు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు ఎన్నికల నియమనిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు/కాలనీల్లో ఎన్నికల వేళ శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా గొడవలు/కొట్లాటలకు దూరంగా ఉండాలని, అందరూ సోదరభావంతో మెలగాలని, సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి గొడవలు లేకుండా సజావుగా నిర్వహించేలా అందరు సహకరించాలని పోలీసులు కోరారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే పోలీసు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు రక్షణ, భద్రత కలిగించడమే పోలీసుల ముఖ్య ధ్యేయమని, ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా, ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పిస్తున్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతి

- ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సులిగిరి తరుణ్



**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల కేంద్రంలో శనివారం భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 93వ వర్ధంతినీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సులిగిరి తరుణ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మల వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ లకు నేటి యువత ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్ మాట్లాడుతూ తెలిపారు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ సామ్రాజ్యవాద మతోన్మాదులకు వ్యతిరేకంగా తమ ప్రాణాలను అర్పించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అతి చిన్న వయసులోనే చిరునవ్వుతో ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదులను తరిమి కొట్టాలని ఆయన మాట్లాడుతూ నేటి యువతకు పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక బలహీన వర్గాల పైన దాడులు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో యువత స్ఫూర్తితో ఆలోచించి మతోన్మాద బిజెపి పార్టీని ఓడించేందుకు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు అలాగే భగత్ సింగ్ రాజ్ గురు , సుఖ్ దేవ్ ల అడుగు జాడల్లో నేటి యువత నడవాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## దేవరాపల్లి మండలం లో హోరెత్తిన జనం

**మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ పై పునరాలోచన చేయాలి గెలిచే అభ్యర్థి కి టికెట్ ఇవ్వాలి లోకల్ ముద్దు-నాన్ లోకల్ వొద్దు అని జనసంద్రం గా మారిన దేవరాపల్లి**







**దేవరాపల్లి సీ కే న్యూస్ ప్రతినిధి,**మాడుగుల నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ టికెట్ గెలిచే అభ్యర్థి కి కాకుండా నాన్ లోకల్ వ్యక్తి కి టికెట్ ఇవ్వడం పట్ల నాయకులు, కార్యకర్తలు తీవ్ర వ్యతిరేకం తెలియజేస్తూ దేవరాపల్లి మండల కేంద్రంలోజనసందోహంగా మారి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.గెలిచే అభ్యర్థి కి టికెట్ ఇవ్వాలి అని దేవరాపల్లి మండలం ఉన్న నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు కూడా గ్రామాలలో కోరుతున్నారు. నారా చంద్రబాబు నాయుడు పునరాలోచించి మాడుగుల టికెట్ రామానాయుడు కి కానీ పీవీజీ కుమార్కి కానీ ఇవ్వాలిసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు సోమిరెడ్డి గోవిందా, సత్తిబాబు, గంధం జగన్,కోరుప్రోలు రామలింగేశ్వర్రావు, నర్సింహానాయుడు,మాజీ ఎంపీటీసీ రాజునాయుడు, వైస్ సర్పంచ్ దొగ్గ రమేష్,గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు.